విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



# మనవార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Telangana | సంపుటి:1, సంచిక:138 | volume: 1, Issue:138 | మంగళవారం 16 డిసెంబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00


## అమ్మాన్‌లో భారతీయుల ఆత్మీయ స్వాగతంతో
# ప్రధాని మోదీ భావోద్వేగం



**అమ్మాన్:** జోర్డాన్ రాజధాని అమ్మాన్‌లో భారతీయ సమాజం ఇచ్చిన ఆత్మీయ స్వాగతం తనను ఎంతో భావోద్వేగానికి గురి చేసిందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. అక్కడ నివసిస్తున్న భారతీయుల ప్రేమాభిమానాలు, దేశ అభివృద్ధిపై వారు వ్యక్తం చేసిన గర్వం, భారతీయ సంస్కృతిపై ఉన్న అనుబంధం భారత్ ప్రవాస భారతీయుల మధ్య ఉన్న శాశ్వత బంధానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.నిభారత్ సాధిస్తున్న పురోగతిని గర్వంగా చెప్పుకుంటూ, దేశ సంస్కృతిని విదేశీ గడ్డపై నిలబెట్టుతున్న ప్రవాస భారతీయుల పాత్ర అభినందనీయమని ప్రధాని అన్నారు. వారు భారతీయ విలువలు, సంప్రదాయాలను తరతరాలకు చేరవేస్తూ, దేశ గౌరవాన్ని అంతర్జాతీయ స్థాయిలో పెంచుతున్నారని ప్రశంసించారు.నిఅలాగే భారత్ జోర్డాన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో ప్రవాస భారతీయులు కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. వాణిజ్యం, సంస్కృతి, ప్రజల మధ్య అనుబంధాన్ని పెంపొందించడంలో డయాస్పోరా చేస్తున్న సేవలు ఇరు దేశాల సంబంధాలకు బలమైన పునాదిగా మారుతున్నాయని తెలిపారు.నిభారత డయాస్పోరా ఎప్పటికీ దేశానికి గర్వకారణమని ప్రధాని వ్యాఖ్యానించారు. విదేశాల్లో ఉన్నా, హృదయపూర్వకంగా భారత్‌తో ముడిపడి ఉన్న ప్రవాసుల సహకారం భారత్ జోర్డాన్ సంబంధాలను మరింత ఎత్తుకు తీసుకెళ్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## హుజురాబాద్‌లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో
# ఎంపీ ఈటల రాజేందర్



- **కొండపాక గ్రామంలో ఇంటింటి ప్రచారం...**
- **సర్పంచ్, వార్డ్ అభ్యర్థులకు మద్దతు పిలుపు...**
- **భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి...**

హుజురాబాద్, డిసెంబర్ 15 :స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో ఎంపీ ఈటల రాజేందర్ విస్తృతంగా పర్యటించారు. వీణవంక మండలం కొండపాక గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని, ప్రజలను నేరుగా కలుసుకొని తమ మద్దతు తెలియజేయాలని కోరారు.నిఈ సందర్భంగా కొండపాక గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఈదునూరి కుమార్ (ఉంగరం గుర్తు)తో పాటు వార్డ్ సభ్యుల అభ్యర్థులకు మద్దతుగా ఎంపీ ఈటల రాజేందర్ ప్రచారం నిర్వహించారు. గ్రామాభివృద్ధికి కట్టుబడి పనిచేసే నాయకత్వాన్ని ప్రజలు ఎన్నుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.నిగ్రామ స్థాయిలో బలమైన పాలన ఏర్పడాలంటే సర్పంచ్, వార్డ్ సభ్యుల పాత్ర కీలకమని ఎంపీ పేర్కొన్నారు. ప్రభుత్వంతో సమన్వయంగా పనిచేసి అభివృద్ధి పనులు ముందుకు తీసుకెళ్లగల అభ్యర్థులకే ప్రజలు అవకాశం ఇవ్వాలని సూచించారు. గ్రామ అవసరాలను తెలుసుకుని పరిష్కార మార్గాలు చూపే నాయకత్వం అవసరమని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు ప్రజల భవిష్యత్తును నిర్దేశించే కీలక ఘట్టమని ఈటల రాజేందర్ అన్నారు. కొండపాక గ్రామంలో అభివృద్ధి వేగం పెరగాలంటే సర్పంచ్ అభ్యర్థి ఈదునూరి కుమార్‌తో పాటు వార్డ్ సభ్యులందరినీ భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రజల మద్దతుతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఆయన భరోసా ఇచ్చారు.

# దౌత్య సంబంధాలకు కొత్త ఊపిరి



- రాష్ట్రమంత్రి భవన్‌లో రాయబారుల ప్రమాణ పత్రాల స్వీకరణ...
- రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసిన ముగ్గురు రాయబారులు...
- ఇరాన్, బ్రూనై, మైక్రోనేషియా ప్రతినిధుల భేటీ...
- ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై చర్చ...

న్యూఢిల్లీ, డిసెంబర్ 15: భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్రమంత్రి భవన్‌లో ముగ్గురు దేశాల రాయబారుల నుంచి అధికారిక ప్రమాణ పత్రాలను స్వీకరించారు. ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ రాయబారి డాక్టర్ మొహమ్మద్ ఫతాలీ, బ్రూనై దారుస్సలాం హై కమిషనర్ శ్రీమతి సితి ఆర్నీఫరిజా హాజీ మొహ్ద్ జైనీ, ఫెడరేటెడ్ స్టేట్స్ ఆఫ్ మైక్రోనేషియా రాయబారి జాన్ ఫ్రిట్జ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.రాష్ట్రమంత్రి భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమం గౌరవప్రదమైన వాతావరణంలో సాగింది. ఆయా దేశాల రాయబారులు తమ తమ ప్రమాణ పత్రాలను రాష్ట్రపతికి సమర్పించారు. ఈ సందర్భంగా భారత్‌తో తమ దేశాల మధ్య ఉన్న స్నేహపూర్వక సంబంధాలను మరింత బలోపేతం చేయాలన్న ఆకాంక్షను వారు వ్యక్తం చేసినట్లు సమాచారం.రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ, ఇరాన్, బ్రూనై, మైక్రోనేషియాలతో భారత్‌కు ఉన్న ద్వైపాక్షిక సంబంధాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. వాణిజ్యం, సంస్కృతి, విద్య, సాంకేతికత వంటి రంగాల్లో పరస్పర సహకారం పెరగాలని అభిప్రాయపడ్డారు. కొత్త రాయబారులు తమ పదవీకాలంలో ఈ లక్ష్యాల సాధనకు కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంతో భారత్ మరియు ఆయా దేశాల మధ్య దౌత్య సంబంధాలకు మరింత బలం చేకూరుతుందని దౌత్య వర్గాలు పేర్కొన్నాయి. పరస్పర గౌరవం, సహకారం ఆధారంగా ద్వైపాక్షిక బంధాలు మరింత లోతుగా అభివృద్ధి చెందనున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# భారత నౌకాదళానికి మరో బలం

- ఐఎన్ఎస్ హంసాలో కొత్త హెలికాప్టర్ దళం ప్రారంభం...
- డిసెంబర్ 17న కొత్త దళం కమిషనింగ్...
- 'ఆస్ప్రేస్'గా నామకరణంని- సముద్ర భద్రతలో నౌకాదళ సామర్థ్యం పెంపు...

గోవా, డిసెంబర్ 17:భారత నౌకాదళ వైమానిక శక్తి మరింత బలపడనుంది. గోవాలోని



ఐఎన్ఎస్ హంసా నౌకాదళ వైమానిక స్థావరంలో నూతన హెలికాప్టర్ దళాన్ని భారత నౌకాదళం ప్రారంభించనుంది. ఇది ఎంహెచ్60ఆర్ హెలికాప్టర్లతో కూడిన రెండో దళం కాగా, దీనికి ఐఎన్ఏఎస్ 335 (ఆస్ప్రేస్) అనే పేరు పెట్టారు.డిసెంబర్ 17న జరిగే ఈ కార్యక్రమంలో భారత నౌకాదళాధిపతి అడ్మిరల్ దినేశ్ కుమార్ త్రిపాఠి పాల్గొననున్నారు. అత్యున్నతాధికారి సమక్షంలో ఈ దళం అధికారికంగా సేవల్లోకి రావడం, నౌకాదళ ఆధునికీకరణలో మరో కీలక ఘట్టంగా భావిస్తున్నారు.నిఈ హెలికాప్టర్లు సముద్ర పర్యవేక్షణ, జలాంతర్గాముల గుర్తింపు, యుద్ధ కార్యకలాపాలు, శోధన రక్షణ వంటి అనేక అవసరాలకు ఉపయోగపడతాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఈ హెలికాప్టర్లు, నౌకాదళ యుద్ధ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచనున్నాయి.ఐఎన్ఎస్ హంసా కేంద్రంగా పనిచేసే ఈ కొత్త దళం, భారత తీర ప్రాంతాల భద్రతతో పాటు హిందూ మహాసముద్ర ప్రాంతంలో నౌకాదళ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించనుంది. భారత నౌకాదళం భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా బలోపేతం అవుతున్న దిశలో ఇది మరో ముఖ్యమైన అడుగుగా రక్షణ వర్గాలు పేర్కొంటున్నాయి.

## మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి: మంత్రి సీతక్క

**మేడారం (ఎస్.ఎస్. తాడ్వాయి మండలం), డిసెంబర్ 15:** ములుగు జిల్లా ఎస్.ఎస్.



తాడ్వాయి మండలంలోని మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయాన్ని రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను మంత్రి సీతక్క క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భక్తుల సౌకర్యాలు దృష్టిలో ఉంచుకుని చేపట్టిన అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.నిసోమవారం ఆలయ గద్దెల పునరుద్ధరణ పనులతో పాటు దేవాలయ ప్రాంగణంలోని పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెల రాతి నిర్మాణాలను మంత్రి సీతక్క పరిశీలించారు. అలాగే రాతి స్తంభాల స్థాపనకు సంబంధించిన నిర్మాణ పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ఢిల్లీలో తీవ్రమైన వాయు కాలుష్యం



**ఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీ నగరంలో వాయు కాలుష్యం తీవ్ర స్థాయికి చేరింది. వరుసగా మూడో రోజూ కాలుష్యం తగ్గకపోవడంతో సాధారణ ప్రజలు శ్వాసకోశ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, గుండె మరియు ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధులు ఉన్నవారిపై ఈ కాలుష్యం తీవ్రమైన ప్రభావం చూపుతున్నది. ఈ పరిస్థితుల నేపథ్యంలో ఢిల్లీ నేషనల్ క్యాపిటల్ రీజియన్‌లో నివసిస్తున్న పౌరులకు సింగపూర్ హైకమిషన్ అడ్వైజరీ జారీ చేసింది. అవసరం లేని సందర్భాల్లో బయటకు వెళ్లకుండా ఇంట్లోనే ఉండాలని సూచించింది. తప్పనిసరిగా బయటకు వెళ్లాల్సి వస్తే మాస్కులు ధరించాలని, ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని హితవు పలికింది. ఈ సూచనలు ముఖ్యంగా ఢిల్లీ-ఎన్సీఆర్‌లో నివసిస్తున్న సింగపూర్ పౌరులు తప్పనిసరిగా పాటించాలని కోరింది.కాలుష్యం వల్ల దృశ్యమానత తగ్గడంతో విమాన రాకపోకలపైనా ప్రభావం పడింది. పలు విమానయాన సంస్థలు ప్రయాణికులకు ముందస్తు హెచ్చరికలు జారీ చేస్తూ, ప్రయాణానికి ముందు తాజా సమాచారం తెలుసుకోవాలని సూచిస్తున్నాయి.

## బాంకే బిహారీజీ ఆలయ దర్శన సమయాల మార్పుపై సుప్రీంకోర్టు అసహనం



**న్యూఢిల్లీ :** ఉత్తరప్రదేశ్‌లోని మథురలో ఉన్న ప్రఖ్యాత బాంకీ బీహారీజీ మహారాజ్ ఆలయంలో దర్శన సమయాలు, పూజా విధానాల్లో జరుగుతున్న మార్పులపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. దేవుడికి విశ్రాంతి వేళల్లో కూడా ప్రత్యేక పూజలు నిర్వహించడమేమిటని ప్రశ్నించింది. భక్తుల నుంచి డబ్బులు తీసుకుని దేవుని విశ్రాంతి సమయంలో పూజలు చేయడాన్ని న్యాయస్థానం తీవ్రంగా తప్పుబట్టింది. ఆలయ దర్శన వేళలు, పూజా విధానాల్లో మార్పులను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది శ్యామ్ దివాన్, న్యాయవాది తన్వి దూబే వాదనలు వినిపించారు. బాంకీ బీహారీజీ ఆలయంలో దర్శన సమయాలే కాకుండా, అనేక మతపరమైన పూజా విధానాల్లోనూ ఇటీవలి కాలంలో మార్పులు చేస్తున్నారని న్యాయస్థానం దృష్టికి తీసుకువచ్చారు.నిఏళ్లుగా వస్తున్న సంప్రదాయం ప్రకారం దేవుడికి విశ్రాంతి వేళలు ఉంటాయని, అయితే ఆ సమయాల్లోనూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ భక్తుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని పిటిషనర్లు పేర్కొన్నారు. ఇది అనాదిగా కొనసాగుతున్న సంప్రదాయాలకు విరుద్ధమని వాదించారు. దీనిపై స్పందించిన ధర్మాసనం ఆలయ నిర్వహణ కమిటీ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. దేవుడికే విశ్రాంతి లేకుండా చేయడమేమిటని తీవ్ర వ్యాఖ్యలు చేసింది.నిఅనాదిగా వస్తున్న ఆలయ నియమాలు, సంప్రదాయాలు, దర్శన సమయాలను తప్పనిసరిగా పాటించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ వ్యవహారంపై దర్యాప్తు జరిపేందుకు ఉన్నతస్థాయి ఆలయ నిర్వహణ కమిటీని నియమిస్తున్నట్లు వెల్లడించింది. తదుపరి విచారణను జనవరి మొదటి వారానికి వాయిదా వేసింది.

# 195 కానాజిగూడ డివిజన్‌గా ప్రకటన స్థానిక వాసుల హర్షం

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డిసెంబర్ 15 మన వార్త :**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి)లో చేపట్టిన డిలిమిటేషన్ ప్రక్రియలో భాగంగా అల్వాల్ సర్కిల్ పరిధిలోని కానాజిగూడ



ప్రాంతాన్ని 195 కానాజిగూడ డివిజన్గా అధికారికంగా ప్రకటించడంతో స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఎన్నాళ్లుగానో కొనసాగుతున్న తమ ఆకాంక్ష నెరవేరిందని, ఈ నిర్ణయం కానాజిగూడ ప్రాంతానికి చారిత్రక ప్రాధాన్యతను తీసుకువచ్చిందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కానాజిగూడకు చెందిన స్థానిక వాసులు అల్వాల్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ను కలిసి, కానాజిగూడ డివిజన్‌ను యథాతథంగా కొనసాగించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. డిలిమిటేషన్ ప్రక్రియలో ఎటువంటి మార్పులు లేకుండా కానాజిగూడను ప్రత్యేక డివిజన్‌గా కొనసాగించాలని వారు విజ్ఞప్తి చేశారు. స్థానికులు మాట్లాడుతూ, కానాజిగూడ ప్రాంతానికి దాదాపు రెండు వందల సంవత్సరాల చరిత్ర ఉందని, ఇంతకాలానికి తమ ప్రాంతాన్ని గుర్తించి ప్రత్యేక డివిజన్ గా ప్రకటించడం హర్షణీయమని తెలిపారు. ఇది కేవలం పరిపాలనా నిర్ణయం మాత్రమే కాకుండా, కానాజిగూడ ప్రజల ఆత్మగౌరవానికి గుర్తింపుగా వారు భావిస్తున్నారు. అదేవిధంగా కానాజిగూడ చుట్టుపక్కల ఉన్న అనుబంధ ప్రాంతాలను కూడా కానాజిగూడ డివిజన్‌లో కలపాలని ఈ సందర్భంగా వారు కోరారు. అలా చేస్తే ప్రజలకు మౌలిక వసతులు, అభివృద్ధి పనులు మరింత సమర్థవంతంగా అమలవుతాయని వారు అభిప్రాయపడ్డారు. నికానాజిగూడ డివిజన్‌గా ప్రకటించడంలో సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, అలాగే జిహెచ్ఎంసి ఉన్నతాధికారులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని తీసుకున్న ఈ నిర్ణయం అభివృద్ధికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వాసులు ఆనంద్ నిరంజన్, శ్రీధర్ రెడ్డి, నందకుమార్, సంతోష్ సాగర్, రామకృష్ణ, శ్రీకాంత్, వీరేష్, సదానంద్, ప్రకాష్, వీరేందర్, వేణు, కన్న, సంపత్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ బోలక్ పూర్‌లో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**సికింద్రాబాద్, డిసెంబర్ 15 మన వార్త:** సికింద్రాబాద్ బోలక్ పూర్ ప్రాంతంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ మహా పడిపూజ కార్యక్రమాన్ని ధీరజ్ స్వామి



మరియు సూరజ్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించగా, పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు. నికార్యక్రమంలో భాగంగా ముందుగా సంప్రదాయ విధానంలో మహా పడిపూజ నిర్వహించగా, అనంతరం అయ్యప్ప స్వామి భజనలు, ఆధ్యాత్మిక గీతాలు, ఆటపాటలతో భక్తి వాతావరణం నెలకొంది. భక్తులు అయ్యప్ప స్వామి నామస్మరణతో కార్యక్రమాన్ని ఆధ్యాత్మిక ఉత్సవంగా మార్చారు. పడిపూజ అనంతరం స్వామి వారికి ప్రత్యేక హారతి, తీర్థ ప్రసాదాల పంపిణీ నిర్వహించారు. అలాగే అన్నదాన కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న అయ్యప్ప స్వాములు భోజనాలు స్వీకరించారు. ఈ కార్యక్రమం ద్వారా భక్తులలో ఆధ్యాత్మిక ఉత్సాహం, ఐక్యత మరింత పెరిగిందని నిర్వాహకులు తెలిపారు. స్థానికుల సహకారంతో, శాంతియుతంగా మరియు సక్రమంగా ఈ మహా పడిపూజ కార్యక్రమం ముగిసిందని నిర్వాహకులు వెల్లడించారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రాంత ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

## కౌకూర్ ప్రాంతంలో తాగునీటి పైప్‌లైన్ పనులు పూర్తి 12 కుటుంబాలకు శాశ్వత పరిష్కారం



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డిసెంబర్ 15 మన వార్త:**మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు దూరదృష్టి గల నాయకత్వంలో, అల్వాల్ సర్కిల్ పరిధి లోని కౌకూర్ ప్రాంతంలోని పలు కాలనీల్లో తాగునీటి పైప్‌లైన్ పనులు నేడు విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ కార్యక్రమానికి 133 డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ సార్థకమైన సహకారం లభించిందని స్థానికులు పేర్కొన్నారు. రాజీవ్ గృహ కల్పా మెయిన్ లైన్ నుంచి భరత్ నగర్ పోచమ్మ దేవాలయం వరకు తాగునీటి పైప్‌లైన్‌ను విస్తరించడం ద్వారా, ఎన్నాళ్లుగానో తాగునీటి కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న 12 కుటుంబాలకు శాశ్వత పరిష్కారం లభించింది. గతంలో నీటి కోసం రోజూ ఇబ్బందులు పడాల్సి వచ్చేదని, ఇప్పుడు నిరంతర నీటి సరఫరాతో జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా, వేగంగా అభివృద్ధి చెందుతున్న మల్లా రెడ్డి కాలనీ □ ఫేజ్ 2లో కూడా తాగునీటి పైప్‌లైన్ పనులు పూర్తికావడంతో ఆ ప్రాంత ప్రజలకు ఎంతో ఊరట కలిగింది. ఈ కాలనీలో నివసిస్తున్న కుటుంబాలకు నిత్యవసరమైన తాగునీరు అందుబాటులోకి రావడం అభివృద్ధిలో కీలక అడుగుగా వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, సామాజిక కార్యకర్త తుడిమెల్ల మల్లికార్జున్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజల దైనందిన జీవితానికి అవసరమైన మౌలిక సదుపాయాలకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా తాగునీరు వంటి అత్యవసర అంశాలను మైనంపల్లి హనుమంత్ రావు నిరంతర పర్యవేక్షణ, మార్గనిర్దేశం మరియు మద్దతుతో వేగవంతంగా అమలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. తాగునీటి పైప్‌లైన్ పనులు నిర్ణీత కాలంలో పూర్తి కావడంపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, తమ సమస్యకు శాశ్వత పరిష్కారం అందించిన మైనంపల్లి హనుమంత్ రావుకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ పనుల్లో కీలక పాత్ర పోషించిన కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ కి, సంబంధిత అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. కౌకూర్ ప్రాంతంలో చేపట్టిన ఈ తాగునీటి అభివృద్ధి పనులు భవిష్యత్తులో మరిన్ని కాలనీలకు విస్తరించాలని, ప్రతి ఇంటికి శుద్ధమైన తాగునీరు అందేలా చర్యలు కొనసాగాలని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి-మీకు ఇచ్చిన నమ్మకాన్ని నిలబెట్టుత




**-వరుకొలు 8వ వార్డు అభ్యర్థి నినిఆవుల అనిత - మల్లేశం...**

**బెజ్జంకి,డిసెంబర్ 15( మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని వరుకొలు గ్రామ పంచాయితీ 8 వ వార్డు సభ్యులుగా ఆవుల అనిత మల్లేశం సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు అభ్యర్థి ఆవుల అనిత - మల్లేషం మాట్లాడుతూ మీ యొక్క అమూల్యమైన ఓటు గౌను గుర్తుపై వేయాలని, మన వార్డు అభివృద్ధి కోసం మీ ముందుకు వచ్చానని, నిస్వార్థంగా గ్రామ అభివృద్ధి కోసం 24 గంటలు అందుబాటులో ఉంటారని, వార్డు అభివృద్ధి కోసం కృషి చేస్తానని, ప్రజా సమస్యల పట్ల అనుభవం పనిచేసే తత్వం నాలో ఉందని, మీరు అవకాశం ఇస్తే వార్డు సమస్యలు నీటి సమస్యలు, వీధి లైట్లు, రోడ్డు సమస్యలు, మరేమైన ఇతరత్ర సమస్యలు, ప్రభుత్వాల నుంచి వచ్చే ప్రతి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందులో చూస్తానని నాకు ఒక అవకాశం ఇచ్చి అమూల్యమైన ఓటు గౌను గుర్తుపై వేసి ఆశీర్వదించాలని వార్డు ప్రజలను కోరారు.

# గురువన్నపేట అభివృద్దే ధ్యేయం - సర్పంచ్ అభ్యర్థి జహంగీర్



**కొమురవెల్లి మండల్ 15 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట కొమరవెల్లి మండలం గురువన్నపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్న స్వతంత్ర అభ్యర్థి బుడిగే జహంగీర్ సోమవారం ఉదయం ఇంటింటి ప్రచారం నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న నాకు గ్రామ ప్రజలు మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుకు వేసి గెలిపించాలని నాయకుడుగా కాదు సేవకుడిగా వస్తున్నానని,గురువన్నపేట గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని, విద్య వైద్యం ఉపాధి అవకాశాలతో పాటు గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు

# సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ



**-ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ...**

**బెజ్జంకి,డిసెంబర్ 15( మన వార్త ప్రతినిధి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామానికి చెందిన కోణం సుగుణ కి 34,000 రూపాయలు గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఎమ్మెల్యే కవ్వం పల్లి సత్య నారాయణ లబ్దిదారులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా లబ్దిదారులు మాట్లాడుతూ సీఎం సహాయనిది కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుగ్గిళ్ల గ్రామ శాఖ అధ్యక్షులు తిప్పరవేణి బాబు, బోయిని ప్రశాంత్, కేడిక లచ్చిరెడ్డి, మహమ్మద్ రియాజ్ పాల్గొన్నారు.

## జాలిగామ సర్పంచ్ సునీత ఆంజనేయులు గౌడ్ కు ఘన సన్మానం



**గజ్వేల్ డిసెంబర్ 15 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం జాలిగామ గ్రామ సర్పంచిగా ఇటీవల ఎన్నికైన తాళ్ల సునీత ఆంజనేయులు గౌడ్ ను సోమవారం వారి స్వగృహంలో వారిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ జాలిగామ గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన తాళ్ల సునీత ఆంజనేయులు గౌడ్ కు వారి బృందానికి శుభాకాంక్షలు అభినందనలు తెలిపి జాలిగామ గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి కృషి చేయాలని రాష్ట్రంలోనే ఆదర్శవంత గ్రామంగా తీర్చిదిద్దడానికి ప్రణాళికలు వేసుకుంటూ అందరితో మమేకమై మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు,వారితో పాటు సురేష్ గౌడ్, కవిందర్, నాని, తదితరులు పాల్గొన్నారు

## వార్డు సభ్యుల గైర్హాజరు వాయిదా పడ్డ ఉపసర్పంచ్ ఎన్నిక...



**చిన్న శంకరంపేట డిసెంబర్ 15 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గా నేడు ఎన్నిక నిర్వహించేందుకు రిటర్నింగ్ అధికారి గంగాధర్ ఉదయం పదిన్నర గంటలకే కార్యాలయానికి చేరుకున్నారు, వార్డు సభ్యులు ఉప సర్పంచ్ ఎన్నికలు హాజరు కాకపోవడంతో వాయిదా వేస్తున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా రిటర్నింగ్ ఆఫీసర్ గంగాధర్ మాట్లాడుతూ చిన్న శంకరంపేట మేజర్ గ్రామపంచాయతీ 12 మంది వార్డు సభ్యులు ఎన్నిక కావడం జరిగిందని ఉపసర్పంచ్ ఎన్నిక కోసం నేడు గెలుపొందిన వార్డు సభ్యులందరికీ ఉదయం 10:30 గంటలకు హాజరు కావాల్సిందని నోటీసులు అందించడం జరిగిందని 10:30 గంటల నుండి 12:30 గంటల వరకు సుమారు రెండు గంటలు వేచి చూసిన ఎవరు వార్డు సభ్యులు హాజరు కాకపోవడంతో ఉపసర్పంచ్ ఎన్నిక వాయిదా వేయడం జరుగుతుందని ఈ విషయాన్ని జిల్లా అధికారులకు తెలియపరిచే వారి నిర్ణయం మేరకు మళ్ళీ సమయం కేటాయించి ఉపసర్పంచ్ ఎన్నిక చేయడం జరుగుతుందని తెలిపారు.

# ఎర్రగుంట తండా ఉపసర్పంచ్ గా మూడావత్ జమున...



**చిన్న శంకరంపేట డిసెంబర్ 15 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం జంగారాయి ఎర్రకుంట తండా సర్పంచ్ గా మంజుల స్వామి నాయక్ ఎన్నిక కావడంతో నేడు ఉపసర్పంచ్ కోసం రిటర్నింగ్ అధికారి సిద్ధం రాధా ఎన్నిక నిర్వహించారు 8 మంది వార్డు సభ్యులు ఉండడంతో ఉప సర్పంచ్ గా మూడావత్ జమున సోమ్లా నాయక్ ను ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి సిద్ధం రాధా మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలలో మంజుల స్వామి నాయక్ సర్పంచ్ గా ఎన్నిక కావడం జరిగిందని దీంతో ఎనిమిది వార్డులలో గెలుపొందిన వార్డు సభ్యులతో ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించడం జరిగిందని వార్డు సభ్యులందరికీ జమునాను ఎన్నుకోవడం జరిగిందని ఆమె తెలిపారు అనంతరం సర్పంచ్ మంజుల నాయక్ ఉపసర్పంచ్ జమున నాయకులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం అందరూ సహకరించాలని గ్రామ అభివృద్ధి కోసం పాటు పడతామని వారు తెలిపారు సర్పంచ్ ఉప సర్పంచ్ ఎన్నిక కోసం సహకరించిన వారందరికీ వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మంజుల నాయక్ తో పాటు ఉపసర్పంచ్ జమున వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థోపెడిక్ భాగంలో విస్తృత సేవలు అందిస్తున్నహై కేర్ హాస్పిటల్



**మధిర డిసెంబర్15( మన వార్త):** మధిర పట్టణంలోని హై కేర్ హాస్పిటల్‌లో ఆర్థోపెడిషియన్ డా. మిధున్ ప్రతి రోజు అందుబాటులో ఉంటూ ఆర్థోపెడిక్ విభాగంలో విస్తృత వైద్య సేవలు అందిస్తున్నారని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. నినిఎముకలు, కీళ్లు, కండరాలకు సంబంధించిన సమస్యలు, వెన్నునొప్పి, మెడ నొప్పి, మోకాలి నొప్పి, నడుము నొప్పి, ప్రమాదాల వల్ల కలిగే ఫ్రాక్చర్లు, క్రీడల సమయంలో వచ్చే గాయాలు, కీళ్ల అరిగిపోవడం (ఆస్టియో ఆర్థ్రైటిస్), ఎముకల బలహీనత వంటి సమస్యలకు సమగ్ర చికిత్సలు అందిస్తున్నట్లు తెలిపారు. నినిఅత్యాధునిక వైద్య పరికరాలతో ఖచ్చితమైన నిర్ధారణ చేసి, అవసరమైన వారికి శస్త్రచికిత్సలు, ప్లాస్టర్ చికిత్సలు, ఫిజియోథెరపీ సూచనలు అందిస్తూ రోగులు త్వరగా కోలుకునేలా చికిత్సా విధానాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా, వెన్నెముక సంబంధిత సమస్యలకు నిపుణుడైన స్పైన్ స్పెషలిస్ట్ డా. శరత్ చంద్ర ప్రతి మంగళవారం హై కేర్ హాస్పిటల్‌లో అందుబాటులో ఉండి, స్లిప్ డిస్క్, వెన్నెముక నొప్పులు, నరాల ఒత్తిడి, మెడ□నడుము సమస్యలు వంటి వ్యాధులకు ప్రత్యేక చికిత్సలు అందించనున్నారని తెలిపారు. నినిప్రజలు ఎముకలు మరియు వెన్నెముక సంబంధిత సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో వైద్యులను సంప్రదించాలని, హై కేర్ హాస్పిటల్‌లో నిపుణ వైద్యుల సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. నినిఇక మహిళల ఆరోగ్య సంరక్షణ కోసం డాక్టర్ తేజస్విని ఆధ్వర్యంలో గైనకాలజీ (స్త్రీరోగ) విభాగంలో గర్భిణీ సంరక్షణ, ప్రసవ సేవలు, నెలసరి సమస్యలు, స్త్రీరోగ సంబంధిత వ్యాధులకు నిపుణ వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. నినిపిల్లల ఆరోగ్యానికి ప్రత్యేకంగా డాక్టర్. ఉదయ్ కిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో పెడియాట్రిక్ (శిశు వైద్య) విభాగంలో నూతన శిశు సంరక్షణ, పిల్లల సాధారణ రోగాలు, టీకాల సేవలు, ఎదుగుదల పర్యవేక్షణ వంటి చికిత్సలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

## భార్యాభర్తలు ఒకప్పుడు సర్పంచ్ ప్రస్తుతం వార్డు సభ్యులు...



**చిన్న శంకరంపేట డిసెంబర్ 15 ( మన వార్త ప్రతినిధి)**చిన్న శంకరం పేట మండలం కామారం గ్రామంలో గతంలో సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన గడిల సుధాకర్, గడీల హేమలత ఇద్దరు భార్యాభర్తలు 10 సంవత్సరాలు సర్పంచ్ గా గ్రామానికి అనేక సేవలందించారు ఈనెల 14వ తేదీన జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో కామారం గ్రామం ఎస్సీ మహిళకు రిజర్వేషన్ రావడంతో భార్యాభర్తలిద్దరూ వార్డు సభ్యులకు పోటీ చేసి గెలుపొందారు, గ్రామ అభివృద్ధి కోసం గతంలో సర్పంచ్ గా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ప్రస్తుతం ఎస్సీ మహిళా రిజర్వేషన్ కావడంతో తమకు అనుకూలమైన సర్పంచ్ అభ్యర్థిని గెలిపించుకోవడం జరిగిందని మళ్లీ వార్డు సభ్యులుగా గెలవడం జరిగిందని గ్రామాభివృద్ధి ద్యేయంగా పనిచేయడం జరుగుతుందని వారు తెలిపారు హేమలత వార్డు సభ్యులు కాగా సుధాకర్ వార్డు సభ్యులుగా గెలుపొంది ఉపసర్పంచ్ గా ఎన్నికయ్యారు. గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తామని ప్రతి ఒక్కరు సహకరించాలని వారు కోరారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి ఇరుముడి మహోత్సవం

**-18 మంది కన్నె స్వాములుతో శబరి యాత్ర...**



**పెబ్బేరు.డిసెంబర్ 15 (మనవార్త ప్రతినిధి)**పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఘనంగా ఇరుముడి కార్యక్రమ మహోత్సవం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తుల మధ్య స్వాముల శరణు ఘోషతో ఆలయంలో అయ్యప్ప నామస్మరణం మారిమోగింది. ఆలయ కమిటీ సభ్యుల సౌజన్యంతో బాలవర్ధన్.దామోదర్ గురు స్వాముల ఆధ్వర్యంలో 36 మంది అయ్యప్ప స్వాములు (41రోజులు) మండల కాలం పాటు దీక్ష పూర్తి చేసుకొని శబరిమలైకి ఇరుముడితో బయలుదేరారు. ఆలయ కమిటీ సభ్యుల సౌజన్యంతో అయ్యప్ప స్వాములకు,భక్తులకు, అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప స్వామికి ఎంతో ప్రీతి అయిన "కన్నె స్వాములను" 18 మంది ఎస్వాములను వనయాత్ర తీసుకెళుతున్నట్లు గురుస్వాములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధిలో భాగస్వామిని అవుతా....



**రామాయంపేట డిసెంబర్ 15 ( మన వార్త ప్రతినిధి)** రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామంలో నిన్న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో ఒకటవ వార్డు సభ్యురాలిగా వగ్గు స్నేహ శ్రీకాంత్ సాగర్ భారీ మెజారిటీతో గెలుపొందారు, ఈ సందర్భంగా తమ విజయానికి సహకరించిన మిత్రులకు శ్రేయోభిలాషులకు ఒకటో వాడు సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గం మొత్తం గ్రామ అభివృద్ధి సారిస్తామని గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరం సహాయ సహకారాలు అందిస్తూ గ్రామాన్ని అభివృద్ధి చేసే విధంగా కృషి చేస్తామని అన్నారు. ప్రజలంతా కూడా గ్రామ అభివృద్ధికి సహకరించాలని అందరము కలుపుకుని పోయి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుచుకోవాలని వారు తెలిపారు.

## మాక్ పంచాయతీ ఎన్నికలు నిర్వహించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మడుపల్లి విద్యార్థులు



**మధిర డిసెంబర్15( మన వార్త):**తెలంగాణ వ్యాప్తంగా ప్రస్తుతం కొనసాగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియను సులువుగా అర్థం చేసుకునేందుకు నిసర్పంచ్ మరియు ఐదు వార్డులతో కూడిన మోడల్ గ్రామపంచాయతీ ఎన్నికలనునిస్థానిక పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మడుపల్లి విద్యార్థులు... ఉపాధ్యాయుల పర్యవేక్షణలో కోలాహలంగా ఉత్సాహంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోటీలో పాల్గొన్న విద్యార్థులంతా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తూ ఓటర్లుగా వ్యవహరిస్తున్న మిగతా విద్యార్థులను ఆకట్టుకునేలా వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నమూనా ఎన్నికలలో ఎన్నికల అధికారిగా వ్యవహరించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ తోట నరసింహారావు, ఎన్నికల ప్రక్రియను పరిశీలించిన, పర్యవేక్షించిన మిగతా ఉపాధ్యాయులంతా విద్యార్థులకు శుభాకాంక్షలు,అభినందనలు తెలిపారు. నిపోలింగ్ అనంతరం యధావిధిగా కౌంటింగ్ ప్రక్రియను కూడా కొనసాగించి గెలుపొందిన అభ్యర్థులను ప్రకటించారు. నిప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలుగా నిలిచే గ్రామాలకు, గ్రామ సర్పంచ్ అలాగే వార్డు సభ్యులు కీలకపాత్ర పోషిస్తారని, వారి యొక్క విధులను సక్రమంగా నిర్వహించడం ద్వారా ప్రభుత్వం చేపట్టే అనేక అభివృద్ధి కార్యక్రమాలు లబ్ధిదారులకు చేర్చటంలో మంచి కృషి చేస్తారని, విద్యార్థులంతా గ్రామపంచాయతీ ఏర్పాటు, ఉపసర్పంచ్ ఎన్నిక తదితర అంశాలను సులువుగా అర్థం చేసుకునేలా ఈ మాక్ పంచాయతీ ఎలక్షన్ తోడ్పడుతుందని ప్రధానోపాధ్యాయులు తోట నరసింహారావు ఉద్ఘాటించారు. ఈ నమూనా ఎన్నికలకు నమూనా బ్యాలెట్ పత్రాలను ఉచితంగా అందించిన దీపు ప్రింటింగ్ ప్రెస్ అధినేత చంటి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## గిరిజన విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధం కావాలి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఐ.ఏ.ఎస్



**భద్రాచలం, డిసెంబర్ 15. (మన వార్త ప్రతినిధి ).**గిరిజన విద్యార్థులు చదువుతోపాటు వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేలా ప్రిన్సిపాల్, లెక్చరర్లు చొరవ చూపాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్, ఐ.ఏ.ఎస్. సూచించారు. సోమవారం తన చాంబరులో ఖమ్మం గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థులకు గ్రూప్స్ మెయిన్స్ పుస్తకాలు కొనుగోలుకు రూ. 45 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖమ్మంలోని గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలను ఇటీవల సందర్శించినప్పుడు విద్యార్థులు ఐఐటీ – జెఇఇ, నీట్, క్లాట్ మరియు హోటల్ మేనేజ్‌మెంట్ ప్రవేశ పరీక్షలకు సంబంధించిన రిఫరెన్స్ పుస్తకాలు అందించాలని కోరినట్లు తెలిపారు. ప్రిన్సిపాల్, లెక్చరర్లు విద్యార్థుల్లో నైపుణ్యాలు, ప్రతిభ, క్రమశిక్షణతో కూడిన అధ్యయన పద్ధతులు పెంపొందించేలా మార్గనిర్దేశం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కెరీర్ గైడెన్స్ కోసం వివిధ శాఖల అధికారులను పిలిపించి విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థులు అందుబాటులో ఉన్న విద్యా వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, తమ విద్యా ప్రయాణంలో రాణించేందుకు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) డేవిడ్ రాజ్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి రజిని తదితరులు పాల్గొన్నారు.

## గెలుపుకు కృషి చేసిన నాయకులకు, ఓటర్లకు కృతజ్ఞతలు



**జహీరాబాద్, డిసెంబర్ 15 (మన వార్త):** తన గెలుపుకు రాత్రి పగలు కృషి చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, గ్రామ ప్రజలకు, ప్రత్యక్షంగా, పరోక్షంగా తన గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఝాడి మల్కాపూర్ సర్పంచ్ గా ఎన్నికైన బేగరి (జేసిబి) రాజు కృతజ్ఞతలు తెలిపారు. జహీరాబాద్ నియోజకవర్గం మొగుడం పల్లి మండలం ఝాడి మల్కాపూర్ సర్పంచ్ పదవి ఎస్సి జనరల్ కు కేటాయించగా జేసిబి రాజు బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో సర్పంచ్ పదవికి పోటీ చేసి విజయం సాధించారు. ఈ సందర్భంగా రాజు మీడియాతో మాట్లాడుతూ తనపై నమ్మకంతో సర్పంచ్ గా గెలిపించేందుకు గ్రామ ప్రజల సంక్షేమం కొరకు కృషి చేస్తానని అన్నారు. తన గెలుపుకు కృషి చేసిన బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు వెంకట్ రామ్ రెడ్డి కి, ఎంపిటిసి భరత్ రెడ్డి కి, గ్రామ పెద్దలు పల్లె బాగన్న కు, కె తిరుమలేశ్ కు, ఏజాజ్ పటేల్ కు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ కు, గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు ఎంకోజీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## డిలిమిటేషన్ గెజిట్‌పై పునఃపరిశీలన కోరిన మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా డిసెంబర్ 15 మన వార్త:**మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి మల్కాజ్‌గిరి నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులతో కలిసి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీ ఆర్.వి. కర్ణణ్ ఐఏఎస్ ని, జిహెచ్‌ఎంసి సీసీపీ శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిలిమిటేషన్ ప్రక్రియకు



సంబంధించి ఇటీవల విడుదలైన గెజిట్ నోటిఫికేషన్పై పునఃపరిశీలన చేయాలని ఎమ్మెల్యే కోరారు. సర్కిళ్లు, డివిజన్ల వారీగా ప్రజలకు అభ్యంతరకరంగా ఉన్న అంశాలను, ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న మార్పులను కమిషనర్ కి వివరంగా వివరించారు. డిలిమిటేషన్ ప్రక్రియలో ప్రజల అభిప్రాయాలు, భౌగోళిక పరిస్థితులు, జనాభా సాంద్రతలు వంటి అంశాలను పరిగణలోకి తీసుకొని న్యాయసమ్మతమైన మార్పులు చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. అల్వాల్ సర్కిల్‌కు సంబంధించిన అంశాలు అల్వాల్ డివిజన్ పేరును "టెంపుల్ అల్వాల్"గా మార్చడాన్ని ఉపసంహరించి, యథావిధిగా "అల్వాల్"గానే కొనసాగించాలని కోరారు. అలాగే అల్వాల్ డివిజన్‌కు చెందిన రీట్రీట్ కాలనీ, బీహెచ్‌ఈఎల్ కాలనీ, తిరుమల ఎంక్లేవ్, వెంకట్ రమణ కాలనీ, చంద్రపురం కాలనీలు అల్వాల్ డివిజన్‌లోనే కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా వెంకటాపురం డివిజన్‌లోని ఆర్టీసీ కాలనీ, బోరాహ కమ్యూనిటీ, లోటస్ పాండ్ కాలనీ, సాయి నగర్ కాలనీ, ఆర్ఫన్ మసీదు ప్రాంతాలను కూకట్‌పల్లి నియోజకవర్గంలోని హస్మత్‌పేట్ డివిజన్‌లో కలపడం వల్ల స్థానికులకు పాలనాపరమైన ఇబ్బందులు ఎదురవుతాయని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. మల్కాజ్‌గిరి సర్కిల్‌కు సంబంధించిన అంశాలు నేరేడ్మెట్ డివిజన్ పేరును "డిఫెన్స్ కాలనీ డివిజన్"గా మార్చడంపై పునఃపరిశీలన చేయాలని కోరారు. నివినాయక్ నగర్ డివిజన్‌ను "కాకతీయ నగర్ డివిజన్"గా, సఫిల్గుడా డివిజన్‌ను "వినాయక్ నగర్ డివిజన్"గా పేరు మార్పు చేయాలని సూచించారు. మౌలాలి డివిజన్‌ను రెండు డివిజన్లుగా విభజించి సంతోష్ నగర్, దీనదయాళ్ నగర్, డీ జంక్షన్, గీతానగర్, వెంకటేశ్వర నగర్ ఎక్స్‌టెన్షన్, ఆర్కేజీ కాలనీ, శారదా దేవి హాస్పిటల్ లేన్ ప్రాంతాలను కలుపుకొని నూతన డివిజన్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్‌ను పాలనా సౌలభ్యం దృష్ట్యా రెండు డివిజన్లుగా విభజించాలని, మల్కాజ్‌గిరి డివిజన్‌లోని బలరాం నగర్ డివిజన్‌కు "నేరేడ్మెట్ డివిజన్"గా పేరు మార్చాలని సూచించారు. నిగౌతమ్ నగర్ □ మీర్జల్‌గూడ డివిజన్ పరిధిలో రైల్వే ట్రాక్‌కు ఇరువైపులా ఉన్న కాలనీలు ఒకే డివిజన్‌లో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ అన్ని అంశాలపై జిహెచ్‌ఎంసి అధికారులు సానుకూలంగా స్పందిస్తూ, గెజిట్ నోటిఫికేషన్‌పై పునఃపరిశీలన చేసి తగిన నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, మేకల సునీత రాము యాదవ్, మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, ఆకుల నర్సింగ్ రావు, బి.ఆర్.ఎస్ నాయకులు జేఏసీ వెంకన్న, తోట నరేందర్ రెడ్డి, అనిల్ కిషోర్ గౌడ్, రాము యాదవ్, అమీనుద్దీన్, డోలి రమేష్, సాయి గౌడ్, సంపత్ యాదవ్, రాజశేఖర్ రెడ్డి, వంశీ ముదిరాజ్, చిన్న యాదవ్, హేమంత్ పటేల్, ఢిల్లీ పరమేష్, శోభన్ బాబు, మోసీన్, పవన్, రేవంత్ రెడ్డి, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వాహనాలు వెళ్లడం వళ్ళ ధ్వంసమైన రోడ్డు



**బెజ్జంకి,డిసెంబర్ 15( మన వార్త ప్రతినిధి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ళ గ్రామం నుండి క్రాసింగ్ పోయే రహదారిపై నిత్యం వాహనాలు ఈ రోడ్డు గుండ వెళ్తుంటాయి. గత కొన్ని రోజుల నుండి భారీ వాహనాలు పోవడం వల్ల రోడ్డు ధ్వంసం అవుతున్నాయి. వాహనదారులు ఈ యొక్క గుంతల వల్ల ఎప్పుడు ఏ ప్రమాద సంభవిస్తుందోనని భయభ్రాంతులకు గురవుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేయాలని వాహనదారులు, గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.

## అధికారులు, సిబ్బంది సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలి

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, డిసెంబర్ 15 (మన వార్త ప్రతినిధి):**రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో డిసెంబర్ 17వ తేదీన జరగనున్న 3వ విడత పోలింగ్ నిర్వహణ కొరకు విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని కోటపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చెన్నూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, భీమారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జైపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మందమర్రి మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన 3వ విడత ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలను ఆయా మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఓటింగ్, కౌంటింగ్ కొరకు అవసరమైన సామాగ్రి పంపిణీ చేయడంతో పాటు ఎన్నికల అధికారులు, సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. డిసెంబర్ 16వ తేదీన అధికారులు నిర్దేశిత సమయానికి తమకు కేటాయించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలలో రిపోర్టు చేయాలని, ఆయా పోలింగ్ కేంద్రాల వారిగా కేటాయించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. 3వ విడతలో భాగంగా డిసెంబర్ 17వ తేదీన జిల్లాలోని చెన్నూరు, కోటపల్లి, భీమారం, జైపూర్, మందమర్రి మండలాలలో గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్, పోలింగ్ సిబ్బంది, సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించడం జరుగుతుందని, డిసెంబర్ 17వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్ జరుగుతుందని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ నిర్భయంగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కు వినియోగించాలని, అధికారులు, మీడియా ప్రతినిధులు అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికలు జరిగేలా అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని తెలిపారు. అనంతరం కోటపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్రాగునీరు, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, సౌకర్యాలు, వంటశాల, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, రిజిస్టర్ లను పరిశీలించారు. విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించడంతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందిస్తూ, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి



**మందమర్రి, డిసెంబర్ 15 (మన వార్త ప్రతినిధి):**రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికలు – 2025లో భాగంగా మండలంలో జరగనున్న మూడో విడత పోలింగ్లో మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, మండల అధ్యక్షుడు బానోతు నీలయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గందె రాంచందర్, పట్టణ కాంగ్రెస్ నాయకులు మంద తిరుమల్ రెడ్డి లు కోరారు. సోమవారం మండలంలోని ఆదిల్ పేట్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆకుల అంజయ్య ను గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామ సర్పంచులుగా కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు వివిధ సంక్షేమ పథకాలు, కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన ఆరు గ్యారెంటీ పథకాలు ప్రజలకు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నెరువట్ల శ్రీనివాస్, ఎండి జమీల్, ఎర్ర రాజు, సుకూర్, చిప్పకుర్తి శశిధర్, రాజేష్, రవి కిరణ్, నీరటి వెంకటేష్, జావిద్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల సౌకర్యార్థం తపాలా శాఖ ఉప కార్యాలయం ఏర్పాటు



**–జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, డిసెంబర్ 15 (మన వార్త ప్రతినిధి):**జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ప్రజల సౌకర్యార్థం తపాలా శాఖ ఉప కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, తపాలా శాఖ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్స్ ఆర్ రామారావు, సబ్ పోస్ట్ మాస్టర్ వి రవి, టి ప్రణబ్ లతో కలిసి తపాలా శాఖ ఉప కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సౌకర్యార్థం సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో సబ్ పోస్ట్ ఆఫీస్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యాలయం ద్వారా పొదుపు ఖాతాలు, స్పీడ్ పోస్ట్, రిజిస్టర్ పోస్ట్, పార్సిల్ సేవ, జీవిత భీమా, ఆర్ డి, సుకన్య సమృద్ధి, టైం డిపాజిట్, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, మంత్లీ ఇన్కమ్ స్కీం, సీనియర్ సిటిజన్, నిసాన్ వికాస్ పాత్ర, ఇతర అన్ని తపాలా సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సెమీ కండక్టర్ ఫెసిలిటీ ఏర్పాటుతో గణనీయమైన ప్రయోజనం



**మంచిర్యాల, డిసెంబర్ 15 (మన వార్త ప్రతినిధి):**పెద్దపల్లి, మంచిర్యాల ప్రాంతంలో సెమి కండక్టర్ ఫెసిలిటీ ఏర్పాటైతే రాష్ట్ర అభివృద్ధికి, యువత భవిష్యత్తుకు గణనీయమైన ప్రయోజనం ఉంటుందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆశాభావం వ్యక్తం చేశారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలకు సంబంధించిన 4,000 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనుల పురోగతిపై సోమవారం ఆయన పార్లమెంట్లో కేంద్ర రైల్వే, ఐటి శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ ను ప్రశ్నించగా, పూర్తి వివరాలతో సమాధానం ఇస్తామని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. అదే సమయంలో తెలంగాణకు తీసుకురావాల్సిన సెమీ కండక్టర్ ఫెసిలిటీ రాజకీయ కారణాలతో ఆంధ్రప్రదేశ్ కు తరలించడం పై ఎంపీ తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఈ ప్రాజెక్టు తెలంగాణకు వచ్చి ఉంటే వేలాది యువతకు ఉద్యోగ అవకాశాలు కలిగేవని తెలుపగా, స్పష్టమైన ప్రపోజల్ ఇవ్వాలని కేందం సూచించగా, దీనిపైన అవకాశాలు పరిశీలిస్తామని మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో ఎంపీ స్వయంగా మంత్రి అశ్విని వైష్ణవ్ ను కలిసి, పెద్దపల్లి – మంచిర్యాల ప్రాంతంలో ఉన్న నీటి వనరులు, భూమి లభ్యత, నైపుణ్యం కలిగిన యువత ప్రతిభను వివరించారు. అదేవిధంగా రామగుండం ఫర్టిలైజర్ కార్పొరేషన్, సింగరేణి సంస్థల విజయాన్ని ఉదాహరణగా చూపుతూ, ఈ ప్రాంతం పరిశ్రమలకు అత్యంత అనుకూలమని వివరించారు.

# ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు...

**–17న జిల్లాలో 3విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్...**

**–జిల్లా కలెక్టర్ కే. హైమావతి...**



**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 15, ( మన వార్త ప్రతినిధి)**ఈనెల 17వ తేదీన జిల్లాలోని అక్కన్నపేట, హుస్నాబాద్, కోహెడ, ధూల్మిట్ట, మద్దూర్, చేర్యాల, కొమురవెల్లి, కొండపాక,కుకునూరుపల్లి మండలాల పరిధిలోని గ్రామాలలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల 3వ విడత ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు సంబంధిత 09 మండలాలలోని గ్రామాల పరిధిలోగల ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, కార్యాలయాలు, విద్యాసంస్థలకు ప్రభుత్వ సెలవు ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి కే. హైమావతి ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికలలో ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు మరియు ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని కావున ఈ అవకాశాన్ని ఆయా మండలాల్లోని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకొని 17వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో పాల్గొని తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఆ ప్రకటనలో పిలుపునిచ్చారు.

# ఘనంగా బిజెపి నేత రఘునాథ్ వెరబెల్లి జన్మదిన వేడుకలు



**మందమర్రి, డిసెంబర్ 15 (మన వార్త ప్రతినిధి):**జిల్లాకు చెందిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి జన్మదిన వేడుకలు సోమవారం బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షుడు సప్పిడి నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మనోవికాస్ పాఠశాలలో దివ్యాంగుల విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి, ఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు డివి దీక్షితులు, జిల్లా కార్యవర్గ సభ్యుడు పోతునూరు రాజేందర్, పట్టణ ఉపాధ్యక్షుడు శనిగారపు శ్రీనివాస్, నాయకులు అభిలాష్, పోచంపల్లి శేఖర్, గాదె రాములు, గణపతి, ఓం ప్రకాష్, ప్రవీణ్, శ్యాంసుందర్, శివసాయి, వేణుగోపాల్ లు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమానికి మరింత తోడ్పాటు మైనార్టీ వెల్ఫేర్ మంత్రిని కలిసిన మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డిసెంబర్ 15 మన వార్త:** మైనార్టీల సంక్షేమానికి మరింత ప్రాధాన్యం కల్పించాలని కోరుతూ మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ మంత్రివర్యులు అజారుద్దీన్ ని, మైనార్టీ వెల్ఫేర్ సెక్రెటరీ షఫీఉల్లాని మర్యాదపూర్వకంగా కలిశారు. రాబోయే క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని క్రైస్తవ మైనార్టీలకు అవసరమైన సంక్షేమ చర్యలపై మంత్రి కు ఎమ్మెల్యే వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా క్రైస్తవులతో పాటు ఇతర మైనార్టీల సమస్యలను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ,నిక్రిస్మస్ సెలబ్రేషన్ల సందర్భంగా క్రైస్తవులకు అందించే ఫీస్ట్‌కు ప్రత్యేక నిధులు కేటాయించాలి,నిచర్చ్‌లకు పెయింటింగ్, ఎలక్ట్రికల్ లైటింగ్ పనుల కోసం నిధులు మంజూరు చేయాలి,నిముస్లిం క్రైస్తవులకు స్మశానవాటిక స్థలాన్ని కేటాయించాలి,నిపాస్టర్లకు జీతాలు అందించే విధానంపై తగిన చర్యలు తీసుకోవాలి,నిక్రైస్తవ సోదరులను హోలీ ల్యాండ్ టూర్‌కు తీసుకెళ్లేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలినిఅని విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన మైనార్టీ వెల్ఫేర్ మంత్రివర్యులు అజారుద్దీన్, సెక్రెటరీ షఫీఉల్లా సానుకూలంగా స్పందిస్తూ, మైనార్టీల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని, వినతిపత్రంలో పేర్కొన్న అంశాలపై తగిన పరిశీలన చేసి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, మేకల సునీత రాము యాదవ్, మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, ఆకుల నర్సింగ్ రావు, బి. ఆర్. ఎస్ నాయకులు జేఏసీ వెంకన్న, తోట నరేందర్ రెడ్డి, అనిల్ కిషోర్ గౌడ్, రాము యాదవ్, అమీనుద్దీన్, డోలి రమేష్, సాయి గౌడ్, సంపత్ యాదవ్, రాజశేఖర్ రెడ్డి, వంశీ ముదిరాజ్, చిన్న యాదవ్, హేమంత్ పటేల్, ఢిల్లీ పరమేష్, శోభన్ బాబు, మోసీన్, పవన్, రేవంత్ రెడ్డి, దినేష్, అలాగే క్రైస్తవ సంఘాల నాయకులు లియోనార్డ్ మీఘర్, దినకర్, సాల్మన్, డేవిడ్ ఫ్రాంక్లిన్, శర్వానంద్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో రాష్ట్రంలో వచ్చేది బిజెపి ప్రభుత్వామే



**–బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి...**

**మంచిర్యాల, డిసెంబర్ 15 (మన వార్త ప్రతినిధి):**రాష్ట్రంలో త్వరలో వచ్చేది బిజెపి ప్రభుత్వమేనని బిజెపి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి తెలిపారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని సుచిత్ర ఇన్ హాల్లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో జిల్లాలోని మంచిర్యాల నియోజకవర్గంలోని బిజెపి పార్టీ తరఫున పోటీ చేసి ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను పార్టీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ తో కలిసి ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, పంచాయతీ ఎన్నికలలో ప్రజలు బిజెపి వైపు మొగ్గు చూపారని తెలిపారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని గుర్తించిన ప్రజలు గ్రామాల్లో బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచ్ లుగా, వార్డు సభ్యులుగా గెలిపించారన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. త్వరలో జరిగే ఎంపీటీసీ, జడ్పిటిసి, మున్సిపల్ ఎన్నికల్లో సైతం బిజెపి అత్యధిక స్థానాల్లో గెలుస్తుందని భీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పురుషోత్తం జాజు, పెద్దపల్లి పురుషోత్తం, గాజుల ముఖేష్ గౌడ్, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, కొయ్యల ఏమాజీ, ఎనగందుల కృష్ణమూర్తి, జోగుల శ్రీదేవి, రమేష్ జైన్, బియ్యాల సతీష్ రావు, అశ్విన్, రమణ రావు, గుండా ప్రభాకర్, అమిరిశెట్టి రాజ్ కుమార్, కుర్రె చక్రవర్తి, సత్రం రమేష్, బందెల రవి గౌడ్, నాగిరెడ్డి హేమంత్ రెడ్డి, గడ్డం స్వామి రెడ్డి, ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐఎన్టియుసి ఆధ్వర్యంలో కార్పొరేట్ హెచ్ఆర్డి జిఎంకు ఘన సన్మానం



**మందమర్రి, డిసెంబర్ 15 (మన వార్త ప్రతినిధి):**ఏరియా ఎస్ఓటు జిఎం గా విధులు నిర్వహించి, పదోన్నతి పై బదిలీ అయ్యి కార్పొరేట్ హెచ్ఆర్డి జిఎంగా విధులు నిర్వహిస్తున్న కార్పొరేట్ జిఎం విజయ ప్రసాద్ ను సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టీయూసీ) ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. 56వ రక్షణ వారోత్సవాల సందర్భంగా రక్షణ కమిటీ కన్వీనర్ హోదాలో సోమవారం ఏరియాలోని కేకే 5 గనికి విచ్చేసిన విజయ్ ప్రసాద్ ను ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గని పిట్ కార్యదర్శి బీమారపు సదయ్య, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి హనుమాండ్ల రాజేంద్రప్రసాద్, నాయకులు రాజేందర్, రమేష్, నరేష్ లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణనీ మర్యాద పూర్వకంగా కలిసిన లక్ష్మీపూర్ గ్రామ సర్పంచ్



**బెజ్జంకి,డిసెంబర్ 15(మన వార్త ప్రతినిధి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని లక్ష్మీపూర్ గ్రామ సర్పంచ్ గా ముక్కిస కవిత–రత్నాకర్ రెడ్డి నూతన సర్పంచిగా గెలిచిన శుభ సందర్భంగా మొదటిసారిగా మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణని మర్యాదపూర్వకంగ కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నూతన గ్రామపంచాయతీ పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగాధర హరీష్, 5వ వార్డు సభ్యులు బోనగిరి మంజుల, తొమ్మిదవ వార్డు సభ్యులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,మార్కెట్ కమిటీ వైస్ చేర్మెన్ చిరువేరు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు శాంతియుతంగా నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు

**–సిద్దిపేట పోలీస్ కమిషనర్నిఐపిఎస్ ఎస్ ఎం విజయ్ కుమార్...**



**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 15, ( మన వార్త ప్రతినిధి )**జిల్లాలో 3 విడత స్థానిక సంస్థల ఎన్నికలు అక్కన్నపేట, చేర్యాల, దూల్మిట్ట, హుస్నాబాద్, కోహెడ, కొమరవెల్లి, కొండపాక, కుకునూరుపల్లి, మద్దూర్ మండలాల్లో 17 – 12– 2025న ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు జరగనున్న నేపథ్యంలో, ఎన్నికలు శాంతియుతంగా నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయడమైనది. నిమూడవ విడత ఎన్నికల నేపథ్యంలో 163( బి ఎన్ ఎస్ ఎస్ ) (144 సెక్షన్ ) అమల్లో ఉన్నందున ఐదుగురు లేదా అంతకన్నా ఎక్కువ వ్యక్తులు గుంపులుగా గుమికూడరాదు. నిపోలింగ్‌కు 44 గంటల ముందు నుండి , అనగా 15–12–2025 సాయంత్రం 5:00 గంటల నుంచి పోలింగ్ పూర్తయ్యే వరకు, సైలెంట్ పీరియడ్ అమల్లో ఉంటుంది. ఈ సమయంలో ఎన్నికల సభలు, సమావేశాలు, ఇంటింటా ప్రచారం, లౌడ్‌స్పీకర్ వినియోగం, ర్యాలీలు, బైక్ ర్యాలీలు పూర్తిగా నిషేధం. నిపోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల లోపల, ఓటర్లు పోలింగ్ కేంద్రానికి వెళ్లే మార్గంలో లేదా దానికి సంబంధించిన వీధుల్లో ఎలాంటి ప్రచారం, అడ్డంకులు, ఉద్రేకం లేదా ప్రలోభాలను సృష్టించకూడదు. నిపోలింగ్ కేంద్రం నుండి 200 మీటర్ల దూరం లోపల ఎలాంటి బూత్‌లను ఏర్పాటు చేయడానికి అనుమతి లేదు. అభ్యర్థికి లేదా వారి పక్షాన ఒక్క బూత్‌ను మాత్రమే 200 మీటర్ల పరిధికి వెలుపల ఏర్పాటు చేయాలి. ప్రతి బూత్‌కు ఒక టేబుల్ రెండు కుర్చీలు మాత్రమే అనుమతించబడతాయి. వాతావరణ పరిస్థితుల నుండి రక్షించుకోవడానికి గొడుగు లేదా టర్పాలిన్ ముక్కను ఉపయోగించవచ్చు. బూత్‌ను టెంట్లు లేదా ఇతర మార్గాల ద్వారా మూసివేయడానికి వీలులేదు. నిబూత్‌ల ఏర్పాటుకు సంబంధించి రిటర్నింగ్ అధికారికి లిఖితపూర్వకంగా తెలియజేయాలి స్థానిక అధికారుల నుండి లిఖితపూర్వక అనుమతి తప్పనిసరిగా పొందాలి. బూత్ లో ఇచ్చే చీటీలపై అభ్యర్థి పేరు లేదా గుర్తు లేదా రాజకీయ పార్టీ పేరు ఉండకూడదు. కేవలం తెల్ల కాగితంపై మాత్రమే ముద్రించాలి. నిపోలింగ్ స్టేషన్ ప్రాంగణంలో లేదా 100 మీటర్ల పరిధి లోపల ఫోన్లు, కార్డ్‌లెస్ ఫోన్‌లు, వైర్‌లెస్ సెట్‌లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను ఉపయోగించడానికి లేదా తమ వద్ద ఉంచుకోవడానికి అనుమతి లేదు. నిఎన్నికల భద్రత దృష్ట్యా, మద్యం దుకాణాలు (వైన్ షాపులు) డిసెంబర్ 15వ తేదీ సాయంత్రం 05:00 గంటల నుండి డిసెంబర్ 18 తేదీ ఉదయం 10:00 గంటల వరకు పూర్తిగా మూసి ఉంచవలెను. నిపోలింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు లేదా ప్రదర్శనలు నిర్వహించడానికి అనుమతి లేదు. నిషేధాన్ని ఉల్లంఘించి ఎవరైనా ర్యాలీలు నిర్వహించినట్లయితే, వాళ్ల పై కేసులు నమోదు చేయబడుతుంది. నిఎన్నికలు స్వచ్ఛంగా, ప్రశాంతంగా జరగేందుకు ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని కోరడమైనది.

## చిన్న గుండవెల్లిలో మెరుపుల రోజా వీరేందర్ గౌడ్ ఘన విజయం



**–హనుమాన్ యూత్ ఫెడరేషన్ శుభాకాంక్షలు...**

**సిద్దిపేట, డిసెంబర్ (మన వార్త ప్రతినిధి):**సిద్దిపేట గ్రామీణ మండలం చిన్న గుండవెల్లి గ్రామపంచాయతీ ఎన్నికల్లో మెరుపుల రోజా వీరేందర్ గౌడ్ విజయం సాధించిన సందర్భంగా హనుమాన్ యూత్ ఫెడరేషన్ సభ్యులు నూతన సర్పంచ్ ను శాలువాతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యూత్ ఫెడరేషన్ సభ్యులు మాట్లాడుతూ,పదవి ఉన్నా లేకున్నా వీరేందర్ గౌడ్ గత కొంతకాలంగా అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తూ సేవాభావాన్ని చాటుకున్నారని తెలిపారు. గ్రామ సర్పంచ్‌గా విజయం సాధించిన నేపథ్యంలో గ్రామ అభివృద్ధికి మరింత కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మెరుపుల రోజా వీరేందర్ గౌడ్ మాట్లాడుతూ,తమపై నమ్మకం ఉంచి ప్రేమతో ఆశీర్వదించిన మా చిన్న గుండవెల్లి గ్రామ ప్రజలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసి. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా ప్రతి వార్డును సమానంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని,మాటలకంటే పనితోనే సమాధానం ఇస్తామని స్పష్టం చేశారు. తనపై విశ్వాసం ఉంచి మద్దతు తెలిపిన గ్రామస్తులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## సర్వేలు నోటీసులే చర్యలు లేవా? స్మశానవాటిక కబ్జాలపై ఆరోపణలు..!

**–ప్రజా ఆస్తులపై కబ్జాలుడ ఎవరి బాధ్యత? అల్వాల్ సర్కిల్ ఫోకస్...**

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, డిసెంబర్ 15 మన వార్త:** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అల్వాల్ సర్కిల్ పరిధిలోని చెరువులు, పార్కులు,రోడ్లు,ఇప్పుడు స్మశానవాటిక క్రమంగా కబ్జాలకు అడ్డాగా మారుతున్నాయి.



ఇప్పటికే చెరువులు, ప్రభుత్వ భూములపై అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్న నేపథ్యంలో, తాజాగా స్మశానవాటిక కూడా కబ్జాలకు గురవుతుండటం స్థానికుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. తుర్కపల్లి బొల్లారం పరిధిలోని బంధం బావి హిందూ స్మశానవాటిక, సర్వే నంబర్ 8లో గతంలో సుమారు రెండు ఎకరాల భూమిని స్మశానవాటిక కోసం అధికారికంగా కేటాయించారు. అయితే ప్రస్తుతం ఆ భూమిలో కొంతమంది అక్రమంగా ఆక్రమణలకు పాల్పడి, ఇళ్లను నిర్మించుకొని దర్జాగా నివసిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. స్మశానవాటికకు కేటాయించిన భూమిలోనే ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నా, సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎమ్మార్వో అధికారులు సర్వే పేరుతో హడావిడి చేసినప్పటికీ, కబ్జాలను పూర్తిగా తొలగించడంలో విఫలమయ్యారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సర్వేలు, నోటీసులకే పరిమితమై, వాస్తవంగా అక్రమ నిర్మాణాల తొలగింపుపై చర్యలు తీసుకోలేదని స్థానికులు అంటున్నారు. మా స్మశానవాటికను కాపాడండి" స్థానికుల వినతి స్మశానవాటిక భూమి కబ్జాకు గురవుతుండటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. తమ పూర్వీకుల అంత్యక్రియలు నిర్వహించే పవిత్ర స్థలాన్ని కాపాడాలని కోరుతూ గతంలో మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి వినతిపత్రం కూడా అందజేశారు. అయినప్పటికీ ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు ఆశ్చర్యం, అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. స్మశానవాటిక భూములు కబ్జాలకు గురైతే భవిష్యత్తులో అంత్యక్రియల నిర్వహణకే తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెరువులు, స్మశానవాటికలు వంటి ప్రజా ప్రయోజన భూములు కాపాడాల్సిన బాధ్యత అధికారులదేనని, కానీ నిర్లక్ష్యం వల్ల అక్రమాలకు బలం చేకూరుతోందని విమర్శిస్తున్నారు. తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ కబ్జాలను వెంటనే తొలగించి, స్మశానవాటిక భూమిని పూర్తిగా రక్షించాలని, సర్వే నంబర్ 8లోని రెండు ఎకరాల భూమికి స్పష్టమైన హద్దులు ఏర్పాటు చేసి ఫెన్సింగ్ చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ప్రజా ఆస్తుల పరిరక్షణపై ప్రభుత్వ పెద్దలు, జిల్లా అధికారులు తక్షణమే స్పందించి, బంధం బావి హిందూ స్మశానవాటికను కబ్జాల నుంచి కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

## క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించేందుకు హాస్టల్ విద్యార్థులకు క్రీడల కిట్ల పంపిణీ చేసిన కల్వకుర్తి ఆర్.డి.ఓ. జనార్ధన్ రెడ్డి



**కల్వకుర్తి. డిసెంబర్ 15 మన వార్తా ప్రతినిధి** కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ షెడ్యూల్ కులాల బాలుర హాస్టల్ ను అకస్మాత్వికంగా సందర్శించిన కల్వకుర్తి ఆర్.డీ.ఓ. జనార్దన్ రెడ్డి హాస్టల్ విద్యార్థుల సమస్యలను తెలుసుకోవడం జరిగింది. హాస్టల్ విద్యార్థుల కోసం తన సొంత డబ్బులతో విద్యార్థులకు వివిధ క్రీడాల సామగ్రి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా హాస్టల్‌లో నివసిస్తున్న విద్యార్థుల విద్యా, వసతి సదుపాయాలపై ఆరా తీశారు. అనంతరంవిద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు క్రికెట్ బ్యాట్లు. వాలీబాల్. సెటిల్ బ్యాట్స్ లను పంపిణీ చేశారు. కల్వకుర్తినిఆర్‌డీఓ మాట్లాడుతూ యువత మత్తు పానీయాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటుందని అలా కాకుండా యువత చదువుతోపాటు క్రీడల్లో శ్రద్ధ పెట్టాలని క్రీడలు కూడా శారీరక, మానసిక అభివృద్ధికి ఎంతో అవసరమని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ రవికుమార్, సిబ్బంది మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరేపల్లి గ్రామ సర్పంచ్ గా బూడిద మల్లేష్‌ను గెలిపించండి



**మంచిర్యాల, డిసెంబర్ 15 (మన వార్త ప్రతినిధి):**జిల్లాలోని భీమారం మండలం ఆరేపల్లి గ్రామ సర్పంచ్ గా బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్పీ) బలపరుస్తున్న బూడిద మల్లేష్ లేడీ పర్స్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బహుజన సమాజ్ పార్టీ నాయకులు కోరారు. సోమవారం ఆరేపల్లి గ్రామంలో మల్లేష్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ పార్టీ నాయకులు మాట్లాడుతూ, బూడిద మల్లేష్ విద్యావంతుడని అందరికీ నిత్యం అందుబాటులో ఉండే వ్యక్తి అని, ఆరేపల్లి గ్రామ ప్రజలు లేడీ పర్స్ గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఆరేపల్లి అభివృద్ధి లేడీ పర్స్ అభ్యర్థి గెలిస్తేనే సాధ్యమన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ఉక్కు సంకల్పం కలిగిన నాయకుడు బూడిద మల్లేష్ అని తెలిపారు. ఇటువంటి నాయకుడిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ఆరేపల్లి గ్రామ ప్రజలదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల, జగిత్యాల జిల్లాల జోనల్ ఇంచార్జి కాదాసి రవీందర్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, మంచిర్యాల జిల్లా ఇంచార్జ్ దాగం శ్రీనివాస్, ఆరేపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి బూడిద మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యతతో విజయాలు సొంతం



**–విద్యార్థులు ఎల్లప్పుడూ ఏ లక్ష్యాన్ని అసాధ్యంగా భావించవద్దు...**
**–జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి...**

**మధిర,డిసెంబర్ 15(మన వార్త):**విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న రంగంలో నైపుణ్యతను పెంచుకుంటే జీవితంలో విజయాలు సొంతం అవుతాయని ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ పోలేపల్లి షిరిడి సాయినాథ్ నగర్ భద్రాద్రి కాలనీలోని పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయంలో ఇన్నోవేషన్ అండ్ స్కిల్ సెంటర్‌ను సోమవారం కలెక్టర్ ప్రారంభించారు. అంతకుముందు కేంద్రీయ విద్యాలయ సంఘటన్ ఫౌండేషన్ డే కార్యక్రమాన్ని కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,దేశ వ్యాప్తంగా అత్యున్నత విద్యను ప్రభుత్వ రంగంలో అందించే సంస్థలుగా కేంద్రీయ విద్యాలయాలకు మంచి పేరు ఉందన్నారు. కేంద్రీయ విద్యాలయాల్లో అడ్మిషన్ల కోసం కలెక్టర్‌గా తనకు అనేక దరఖాస్తులు వస్తాయని,ఈ విద్యాలయంలో చదవాలని బయట మంచి డిమాండ్ ఉందన్నారు. కేంద్రీయ విద్యాలయాల్లో చదివేందుకు అవకాశం వచ్చిన ప్రతి విద్యార్థి అదృష్టవంతుడని, చిన్నతనంలో తనకు ఇటువంటి మంచి విద్యాలయాల్లో చదువుకునే అవకాశం లభించలేదని కలెక్టర్ తెలిపారు. మన దగ్గర ఉన్న సదుపాయాలను ఎంత మెరుగ్గా వినియోగించుకుంటామనే దానిపై మన సక్సెస్ ఆధారపడి ఉంటుందన్నారు. కేంద్రీయ విద్యాలయంలో చదివే విద్యార్థులు క్రీడల్లో,అకడమిక్స్ లో సమాంతరంగా రాణిస్తున్నారని తెలుసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. దేశంలో మంచి పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దుతూ వారి సమగ్ర అభివృద్ధికి కేంద్రీయ విద్యాలయాలు దోహద పడుతున్నాయన్నారు. జీవితంలో మనం విజయాల వెనుక పరిగెత్తవద్దని, మనకు ఆసక్తి ఉన్న రంగాల్లో విశిష్టమైన నైపుణ్యత పెంచుకుంటే విజయాలు వాటంతటవే మనను వెతుక్కుంటూ వస్తాయని తెలిపారు. సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ వంటి క్రీడాకారులు సైతం ఒకే రోజు గొప్పవారు కాలేదని,రెగ్యులర్ గా ప్రాక్టీస్ చేస్తూ తమ నైపుణ్యతకు పదును పెట్టడం వల్ల అనేక విజయాలు సాధించారని గుర్తు చేశారు. వారి నుంచి మనం ఆ స్ఫూర్తి నేర్చుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ఎల్లప్పుడూ ఏ లక్ష్యాన్ని అసాధ్యంగా భావించవద్దని,చిన్నతనంలో తాను కూడా సివిల్ సర్వీసెస్ పెద్ద పెద్ద స్కూల్స్ లో చదివే వారి కోసమేనని భావించానని,రోజులు గడిచే కొద్దీ తాను కూడా ఇతరులతో పోటీ పడవచ్చని భావించి సివిల్స్ పరీక్షలు రాశానని,పలుమార్లు వైఫల్యం చెందినప్పటికీ చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ మరోసారి ప్రయత్నించడం వల్ల విజయం సాధించానని కలెక్టర్ తెలిపారు. మనకు ఆసక్తి గల రంగంలో నైపుణ్యత సాధించడం కోసం చాలా కష్టపడాల్సి ఉంటుందని,అదే సమయంలో మనపై నమ్మకం ఎప్పుడు వదలవద్దని,కష్టం,నమ్మకం కలిస్తే ఎంత పెద్ద లక్ష్యమైన సాధ్యం అవుతుందని అన్నారు. నైపుణ్యత పెంపొందించుకోవడం జీవితాంతం కొనసాగించాలని,విజయాలు జీవన ప్రయాణంలో ఒక భాగంగా మాత్రమే పరిగణించాలని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు పీఎం శ్రీ కేంద్రీయ పాఠశాల చైర్మన్ అయిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి విద్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం జిల్లా కలెక్టర్ విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు,మెమోంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, డివైఎస్ఓ సునీల్ రెడ్డి, ప్రిన్సిపాల్ కవీంద్రరాయ్, టీచర్లు నసీరుద్దీన్ బాబా, సీహెచ్. నరేంద్ర కుమార్, అనిల్ భట్, తన్మాయి, ఊర్మిళ, విభాష, మమత, త్రినేత్ర పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజును కలిసిన నూతన పాలకవర్గం...




**నార్సింగి డిసెంబర్ 15 ( మన వార్త ప్రతినిధి )** నార్సింగ్ మండలం షేర్ పల్లి పంచాయతీ పాలకవర్గం చిన్న శంకరంపేట మండల మాజీ జెడ్పిటిసి మాధవి రాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజు లను వారు మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పాలకవర్గాన్ని వారు శాలువాలతో సన్మానించారు, అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనపై ప్రజలకు విరక్తి చెందారని గతంలో గ్రామ పంచాయతీలకు సంబంధించిన నిధులు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు నమ్మకం కోల్పోయారని దానికి నిదర్శనమే బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థుల గెలుపు అని వారు తెలిపారు. గ్రామాలలో పరిపాలన పూర్తిగా కుంటుపడిందని చెత్త సేకరించే ట్రాక్టర్లకు సైతం డీజిల్ లేక మూలన పడి ఉన్నాయని, గతంలో చేసిన బిల్లులు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని, రెండో విడుతలో వచ్చిన ఫలితాలే మూడవ విడుత లో కూడా బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులే భారీగా గెలవబోతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ విజయ్ కుమార్, వార్డు సభ్యులు అరుణ్ యాదవ్, నవీన్ కుమార్, శ్రీనివాస్, మల్లేశం నాయుకులు గౌండ స్వామి యాదవ్, నాగరాజు, స్వామి గౌడ్, రవీందర్ గౌడ్, మల్లేశం, అజయ్ గౌడ్, శ్రీనివాస్, ప్రశాంత్, గోపాల్, మహేష్, అనిల్, వెంకటేశం, సిద్ధిరములు తదితరులు పాల్గొన్నారు.

## పురాతన శివాలయాన్ని పునర్ నిర్మించుకుందాం సేవ్ పురాతన శివాలయం నిదానంతో ముందుకెళ్దాం



**కల్వకుర్తి డిసెంబర్ 15 మనవార్త ప్రతినిధి**ఎల్లికల్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శివ కృష్ణ. కల్వకుర్తి నియోజకవర్గం లోని ఎన్నికల గ్రామంలో సుమారు 50.60. సంవత్సరాల చరిత్ర కలిగిన పురాతన శివాలయం ఉంది. ఎంతోమంది దుండగులు గుప్త నిధుల కోసం తవ్వకాలు కూడా జరిపారు. కానీ ఎల్లికల్ గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శివ కృష్ణ శివాలయం పై ప్రత్యేక దృష్టిసారించి తన సొంత డబ్బులతో శివాలయానికి జెసిబి ని పెట్టి రోడ్డు ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే శివాలయంలో పెరిగిన చెట్లను చెత్తాచెదారాన్ని తొలగించడం జరుగుతుందని సుమారు లక్ష నుండి రెండు లక్షల వరకు ఖర్చైనా వెనుకాడేది లేదని పూజలకు నోచుకోని శివాలయాన్ని పూజలు చేసుకునే విధంగా ప్రజలకు అందుబాటులో తేవడానికి తమ శాయశక్తుల ప్రయత్నం చేస్తానని ఎల్లికల్ గ్రామస్తులు పెద్దలు తమకు సహకరిస్తే ప్రముఖ పుణ్యక్షేత్రం మాదిరిగా శివాలయాన్ని తీర్చిదిద్దడానికి 100 శాతం ప్రయత్నం చేస్తానని సేవ్ పురాతన శివాలయం అంటూ ముందుకు వెళుతున్నానని ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు ఉంటే త్వరలోనే పూజాకార్యక్రమాలు చేసే విధంగా ఎల్లికల్ గ్రామ పురాతన శివాలయాన్ని ప్రజలకు ప్రజలు చేయడానికి అనుకూలంగా చేయడం జరుగుతుందని మీడియాకు తెలియజేయడం జరిగింది.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో అదనపు పోలీసు బలగాలు : సీపీ సునీల్ దత్



**కల్లూరు,డిసెంబర్ 15(మన వార్త):**మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 63 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అదనపు పోలీసు బలగాలను మోహరించినట్లు ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి సోమవారం మీడియాతో సీపీ మాట్లాడారు. మూడో విడుత పోలింగ్‌లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా, ప్రశాంత వాతావరణంలో పోలింగ్,ఓట్ల లెక్కింపు సజావుగా జరిగేలా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా పెట్టామని, మద్యం, డబ్బులు, కానుకల పంపిణీపై ప్రత్యేక బృందాలు దృష్టి సారించాయన్నారు. పౌరులు నిర్భయంగా,నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకునేలా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. ఎన్నికలకు ఎక్కడైనా విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలింగ్ మొదలు ఓట్ల లెక్కింపు పూర్తి అయ్యేంత వరకు కట్టుదిట్టమైన భద్రత ఉంటుందని తెలిపారు. ఆరు మండలాలకు 8 మంది ఏసీపీలు, 20 మంది సిఐలు,87 మంది ఎస్ఐలు,17 వందల మంది సిబ్బందికి బందోబస్తు విధులు కేటాయించినట్లు వెల్లడించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక పహారా, నిఘా బృందాలు, 3 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, 78 రూట్ మొబైల్ పార్టీలు, 15 ఎఫ్ఎస్టీ బృందాలు, 30 ఎస్ఎస్టీ బృందాలతో కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. సమస్యాత్మక గ్రామాల్లో పోలీస్ బృందాలతో పికెటింగ్ నిర్వహించి అప్రమత్తంగా. ఉన్నామని, ఎక్కడా గొడవలు జరగకుండా పోలీస్ బృందాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు, సమస్యలను సృష్టించే వారిని ముందస్తు బైండోవర్ చేసినట్లు వెల్లడించారు. ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉందని, ఓటర్లు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఓట్ల లెక్కింపు కేంద్రానికి వంద మీటర్ల దూరంలో ఉండాలని అన్నారు. సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ అమలులో ఉంటుందని, విజయోత్సవ ర్యాలీలు,బాణసంచా, డీజేలకు ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేశారు.

## రెండు గ్రామాలలో సర్పంచ్ గా విజయం సాధించిన జర్నలిస్టులు....

**చిన్న శంకరంపేట డిసెంబర్ 15 ( మన వార్త ప్రతినిధి)**ఈనెల 14వ తేదీన జరిగిన స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికలలో చిన్న శంకరంపేట మండలంలోని చందాపూర్ చందంపేట గ్రామాలలో జర్నలిస్టులు కృష్ణ గౌడ్ ప్రవీణ్ లు విజయం సాధించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తామని గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని వారు కోరారు గ్రామ అభివృద్ధి ధ్యేయంగా సర్పంచ్ గా బరిలో ఉండడం జరిగిందని, ప్రజల నమ్మకాన్ని వాము చేయకుండా గ్రామాలను అభివృద్ధి పరుస్తామని సర్పంచ్ గా ఓటేసి గెలిపించిన ప్రజలకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఉత్తర ద్వార దర్శనం, తెప్పోత్సవ ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష

**-భక్తుల సౌకర్యాలపై కలెక్టర్ ఆదేశాలు...**

**భద్రాచలం, డిసెంబర్ 15. (మన వార్త ప్రతినిధి).**ఈ నెల 29, 30 తేదీల్లో జరగనున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనాల ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐ.ఏ.ఎస్. ఆదేశించారు. సోమవారం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ముక్కోటి ఏకాదశి మహోత్సవాల ఏర్పాట్లపై సమీక్షా సమావేశంలో సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ఠ, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్‌తో కలిసి కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత సమావేశంలో అధికారులకు అప్పగించిన పనులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని సూచించారు. ఆలయ పరిసరాల్లో సీసీటీవీ కెమెరాల ఏర్పాట్ల పనులు వెంటనే ప్రారంభించాలని, భద్రాచలం, దుమ్ముగూడెం దేవాలయాలను దీపాలంకరణతో అలంకరించాలని సూచించారు. తెప్పోత్సవ వీక్షణ కోసం ఎల్ఈడి స్క్రీన్‌లు ఏర్పాటు చేయాలని, హంస వాహనాన్ని సరిచూసి ధృవీకరణ నివేదిక ఇవ్వాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశించారు. హంస వాహనంలో పరిమిత సంఖ్యలోనే అధికారులను అనుమతించాలని, భక్తులు గోదావరిలోకి దిగకుండా పటిష్టమైన బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. పట్టణం, పర్ణశాలలో పారిశుధ్య పనులను ఎంపీడీవోలు, తహాశీల్దార్లు పర్యవేక్షించాలని, దుమ్ముగూడెంలో ప్రత్యేక టీములను ఏర్పాటుచేసి శుభ్రత కార్యక్రమాలు చేయాలని చెప్పారు. భక్తులకు శుద్ధ మినరల్ వాటర్ సదుపాయం, వైద్య బృందాలు, అంబులెన్స్‌లు సిద్ధంగా ఉంచాలని డి.ఎం.&హెచ్.ఓకి ఆదేశించారు. అలాగే భక్తుల వాహనాల పార్కింగ్ కోసం ఏర్పాటు చేసిన ప్రదేశాల్లో సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. భద్రాచలం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందేలా సాంస్కృతిక కార్యక్రమాలు, గిరిజన సాంప్రదాయ వంటకాలు, వస్తువులు ప్రతిబింబించే స్టాల్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. 'ఏరు ఫెస్టివల్' ఏర్పాట్లను రేపటి నుంచే ప్రారంభించి, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. గోడ పత్రికల ద్వారా భద్రాచలం ప్రాముఖ్యత వివరించామని, అధిక సంఖ్యలో భక్తులు రావచ్చని కలెక్టర్ తెలిపారు. భద్రాచలాన్ని ప్రధాన పర్యాటక ప్రాజెక్టుగా తీర్చిదిద్దే లక్ష్యంతో గిరిజన మ్యూజియం, బొజ్జగుప్ప గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఈ రవీంద్రనాథ్, ఇరిగేషన్ ఏఈ శ్యామ్, ఏడీఎంహెచ్ఓ సైదులు, విద్యుత్ శాఖ డీఈ జీవన్ కుమార్, ఆర్అండ్‌బీ డీఈ సతీష్, మధ్య శాఖ అధికారి ఇంతియాజ్ అహ్మద్ ఖాన్‌తోపాటు తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.



## వైద్య చికిత్సల కోసం వసుధ ఫౌండేషన్ చేయూత

**భద్రాచలం, డిసెంబర్ 15: ( మన వార్త ప్రతినిధి ).**అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు వసుధ ఫౌండేషన్ ఆర్థిక సహాయం అందజేసింది. బూర్గంపాడు మండలం గౌతమీపురంకు చెందిన హుస్సేన్ బి, భద్రాచలానికి చెందిన వెంకటేశ్వర్లు వైద్య చికిత్స కోసం ఆర్థిక సాయం ఇవ్వాలని ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మంతెన వెంకట రామరాజును అభ్యర్థించారు. దీనిపై స్పందించిన ఆయన, ఇరువురికి సాయం చేయాలని ఫౌండేషన్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజును కోరారు. ఈ మేరకు భద్రాచలంలో రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య చేతుల మీదుగా గౌతమీపురం నివాసి హుస్సేన్ బి కి రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే వెంకటేశ్వర్లు వైద్య చికిత్స కోసం ఆయన సతీమణి నాగలక్ష్మికి భద్రాద్రి దేవస్థానం ఇంజనీరింగ్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి. రవీంద్రనాథ్ రూ.5,000 అందజేశారు. వైద్య చికిత్సల కోసం ఈ విధమైన ఆర్థిక చేయూతతో బాధిత కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపారు.



## మూర్ఛ వ్యాధి తగ్గడం లేదని మనస్థాపం చెంది మహిళ ఆత్మహత్య....



**చేగుంట డిసెంబర్ 15,( మన వార్త ప్రతినిధి )**చేగుంట మండలం కర్నాల్ పల్లి గ్రామానికి చెందిన చింతాకుల యశోద (38) గత కొన్ని రోజుల నుంచి మూర్ఛ వ్యాధితో బాధపడుతూ ఉండగా ఆస్పత్రిలో చూపించిన తగ్గడం లేదని మనస్థాపము చెంది తేదీ 10. నాడు తన వ్యవసాయ పొలం వద్ద ఏదో గుర్తు తెలియని పురుగుమందు తాగింది , ఇది గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం రామయంపేట్ ఆస్పత్రికి తరలించారు,చికిత్స పొందుతూ సోమవారం నాడు ఆసుపత్రి లో మరణించింది ఇట్టి విషయములో మృతురాలి తల్లి ఇక్కిరి నర్సమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి తెలిపారు.

## బాలాజీ వెంచర్ లో గుర్తుతెలియని మృతదేహం..



**చేగుంట డిసెంబర్ 15, ( మన వార్త ప్రతినిధి )**చేగుంట పట్టణ కేంద్రంలో గల వడియారం రైల్వే స్టేషన్ సమీపంలో గల బాలాజీ వెంచర్ లో సుమారు (55) వయసు కలిగిన వ్యక్తి మృతుదేహం కనిపించింది, ఇది గమనించిన స్థానికులు చేగుంట పోలీసులకు సమాచారం అందించారు, ఘటన స్థలానికి చేరుకున్న చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి విచారణ చేపట్టారు, మృతుడు ఎవరన్నది, ఎలా మరణించాడు అనేది వివరాలు తెలియాల్సి ఉందని ఎస్ఐ తెలిపారు.

## కార్మిక సమస్యల పరిష్కారంలో విఫలమైన గుర్తింపు సంఘం

**-ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య...**

**మందమర్రి, డిసెంబర్ 15 (మన వార్త ప్రతినిధి):**సింగరేణి గుర్తింపు కార్మిక సంఘమైన ఏఐటీయూసీ కార్మిక సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య ఆరోపించారు. యూనియన్ ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య అధ్యక్షతన సోమవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈనెల 27 తో సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు జరిగి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తుందని గుర్తు చేశారు. ఈ రెండు సంవత్సరాల కాలంలో గెలిచిన గుర్తింపు కార్మిక సంఘమైన ఏఐటీయూసీ కార్మికులకు ఏ విధమైనటువంటి ప్రధానమైన సమస్యలు పరిష్కరించలేదని ఆరోపించారు. కార్మికులు ముఖ్యంగా కోరుకున్న సొంతింటి పథకాన్ని అమలు చేయలేదని, పెర్క్ పై ఐటి రద్దు, మారుపేర్ల మార్పు తదితర అనేక విధాలైన సమస్యలు గుర్తింపు కార్మిక సంఘం ముందు ఉన్నప్పటికీ గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ యాజమాన్యంతో జరిపి, సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి తన బాధ్యతను మరిచి వ్యవహరిస్తూ, కార్మికులు వారిపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేస్తున్నారని మండిపడ్డారు. గుర్తింపు కార్మిక సంఘంగా కార్మికులు వారిపై పెట్టుకున్న నమ్మకం నిలబెట్టుకుంటూ, కార్మిక హక్కులు సాధించాలని, ఒకవేళ సాధించే శక్తి లేకపోతే మిగతా సంఘాలను కలుపుకొని పోరాటాలు నిర్వహించి, హక్కులు సాధించాలని సూచించారు. కానీ అటువంటి చర్యలు చేయకుండా, సరైన సమయానికి నిర్వహించాల్సిన నిర్ణయాత్మక సమావేశాలు నిర్వహించకుండా, ఆ సమావేశాలు పెట్టించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా, నెపం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై, ఐఎన్టియుసి పై నెట్టి, ఆరోపణలు చేస్తూ, కాలం వెళ్లదీస్తున్నారని మండిపడ్డారు.గుర్తింపు సంఘం నేతలు కార్మికులకు ఐఎన్టియుసి పై పెరుగుతున్న ఆదరణను తప్పు దోవ పట్టించి, మభ్యపెట్టే విధంగా ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ 25 మంది బృందంతో కమిటీ ఏర్పాటు చేసి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు లను కలిసి, సింగరేణి కార్మికుల సమస్యలపై సమావేశం ఏర్పాటు చేసి, కార్మిక సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారన్నారు. ఇటీవల డిసెంబర్ 8, 9న హైదరాబాద్లో ఏర్పాటు చేసిన గ్లోబల్ సమ్మిట్ 2047 విజన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనక్ ప్రసాద్ పాల్గొని, తెలంగాణలోని యువతకు సంబంధించి నిరుద్యోగులను దృష్టిలో ఉంచుకొని, ఉద్యోగులు కల్పించేందుకు కృషి చేశారని గుర్తు చేశారు. అనంతరం యూనియన్ ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య మాట్లాడుతూ, సింగరేణి సెక్యూరిటీ విభాగం ఇతర విభాగాల నుండి స్థానిక సంస్థల ఎన్నికల నిమిత్తం విధులు నిర్వహించేందుకు ఎన్నికల డ్యూటీ పై పంపించిన కార్మికులకు నష్టపరిచే విధంగా సింగరేణి యాజమాన్యం ప్రవర్తిస్తుందని ఆరోపించారు. వెంటనే యాజమాన్యం తన వైఖరిని మార్చుకొని ఎన్నికల విధులు పై వెళ్లిన ప్రతి కార్మికుడికి ఓడి మాస్టర్ కల్పించి, వారికి అన్ని విధాలుగా న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో బదిలీలకు సంబంధించిన ఉత్తర్వులు అధికారులకు ఉన్న విధంగా కార్మికులకు దానిని వర్తింపజేసే విధంగా ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని, ఈ విధానాన్ని తీవ్రంగా ఖండిస్తూ, బదిలీ విధివిధానాలు గతంలో ఉన్న విధంగా కొనసాగించాలన్నారు. అదేవిధంగా యాజమాన్యం సంవత్సరంలో 100 మాస్టర్లు పూర్తి చేయని కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించి, వారిపై చర్యలు తీసుకునే విధానాన్ని మార్పు చేసి, దానిని 150 మాస్టర్ లకు పెంచి, కార్మికులను మనోవేదన గురి చేసే విధంగా ఉత్తర్వులు జారీ చేసి, కార్మికులు ఇబ్బంది పెడుతుందని ఆరోపించారు. ఆ ఉత్తర్వులను సైతం యాజమాన్యం రద్దు చేసి, పాత పద్ధతిలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వై సత్యనారాయణ, పి వెంకటస్వామి, కనకయ్య, కే ఓదెలు, ఈదునూరి బాపు, జగన్నాథ చారి, కారుకూరి తిరుపతి, భీమారపు సదయ్య, దాసరి భాస్కర్, మంతెన గోపి, ఈ కనకయ్య, రాజేంద్రప్రసాద్, కె బాబు, పి చంద్రశేఖర్ లు పాల్గొన్నారు.



## 39 వసంతాలు పూర్తి చేసుకున్న బాలాజీ స్వీట్ హౌస్



**మందమర్రి, డిసెంబర్ 15 (మన వార్త ప్రతినిధి):**పట్టణంలోని ప్రముఖ బాలాజీ స్వీట్ హౌస్ స్థాపించి 39 వసంతాలు పూర్తి చేసుకొని ప్రజల ఆదరాభిమానాలు పొందిందని ఆరసవెల్లి బాలాజీ, విజయలక్ష్మీ స్వీట్ హౌస్ యజమాని తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని సింగరేణి మనోవికాస్ పాఠశాలలో విద్యార్థులకు పండ్లు మిఠాయిలు పంపిణీ చేసి, సంబరాలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని శ్రీ హరిహర దేవస్థానంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తదనంతరం స్వీట్ హౌస్ వద్ద మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ లను శాలువాతో ఘనంగా సన్మానించి, అనంతరం వారి చేతుల మీదుగా వారి సంస్థలో పనిచేస్తున్నటువంటి కార్మికులకు దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలాజీ స్వీట్ హౌస్ యాజమాని ఆరసవెల్లి బాలాజీ, విజయలక్ష్మీ లు మాట్లాడుతూ, పట్టణానికి తమకు ఉన్న అనుబంధం ఎనలేనిదని తెలిపారు. పట్టణ ప్రజలకు తాము ఎల్లప్పుడు రుణపడి ఉంటామని, తమను ఈన్నీ సంవత్సరాలు ఆదరించిన ప్రతి ఒకరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పట్టణంలో తమ వంతుగా పేద కుటుంబాలకి ఎన్నో సందర్భాలలో తమకు తోచిన విధంగా సహాయాలు అందించడం జరిగిందని గుర్తు చేశారు. ఇకమీదట సైతం పేద ప్రజలకు తమ వంతుగా సహాయం ఎప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు స్థానికులు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## భర్తను హత్య చేసిన భార్య...



**మందమర్రి, డిసెంబర్ 15 (మన వార్త ప్రతినిధి ):**పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజీవ్ నగర్ లో మాటేటి చంద్రయ్య (50) ను అతని భార్య మాటేటి లక్ష్మి హత్య చేసిన సంఘటన కలకలం సృష్టించింది. మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి,పట్టణ ఎన్ఐ ఎన్ రాజశేఖర్ లు తెలిపిన వివరాల ప్రకారం, పట్టణంలోని రాజీవ్ నగర్ చెందిన మాటేటి చంద్రయ్య తరచు మద్యం సేవించి, అతని భార్య లక్ష్మిని, కుమార్తెలను కొడుతూ, వేధింపులకు గురి చేసేవాడని, అతని వేధింపులు భరించలేక మృతిని భార్య లక్ష్మి ఆదివారం చంద్రయ్యను స్టీల్ రాడుతో తలపై పలుమార్లు బలంగా కొట్టగా, ఈ దాడిలో తీవ్ర రక్తస్రావం జరిగి, చంద్రయ్య సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. ఈ మేరకు మృతుని సోదరి దుడం లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామన్నారు. సంఘటన స్థలాన్ని సిఐ శశిధర్ రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్ లు పరిశీలించి, అనంతరం మృతదేహాన్ని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, శవ పంచనామా నిర్వహించారు.

# తిమ్మాయపల్లి సర్పంచ్ నీ ఘనంగా సన్మానించిన

## బెజ్జంకి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి



**బెజ్జంకి, డిసెంబర్ 15(మన వార్త ప్రతినిధి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని తిమ్మాయపల్లి నూతన గ్రామ సర్పంచ్ దానబోయిన సత్తవ్వ పోచయ్య ను బెజ్జంకి మండల బిఆర్ఎస్ పార్టీ బెజ్జంకి మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి,రాష్ట్ర నాయకులు చింతకింది శ్రీనివాస్ గుప్తా, లింగాల లక్ష్మన్ ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచ్ దానబోయిన సత్తవ్వ పోచయ్య నీ మీ యొక్క అమూల్య మైన ఓటు వేసి గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నూతన ఉప సర్పంచ్ శానగొండ పుష్పలత,వార్డు సభ్యులు,దానబోయిన ప్రదీప్, దానబోయిన రాజు, మ్యాకల శ్రీధర్, కల్లూరి రామ్మోహన్, కవ్వప్రశాంత్, కవ్వ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన మూడవ విడత ఎన్నికల ప్రచారం...

**జమ్మికుంట, డిసెంబర్ 15( మన వార్త ప్రతినిధి):**రేపు మూడో విడత ఎన్నికల పోలింగ్. నిమూడవ విడత పంచాయతీ ఎన్నికల ప్రచారం సోమవారం సాయంత్రం 5 గంటలకల్లా ముగిసింది. ప్రచార రథాల మైకులు మూగపోయాయి. నిమండల పరిధిలోని 20 గ్రామాలలో ఆయా గ్రామాలకు పోటీచేసే సర్పంచ్, వార్డు అభ్యర్థులు తమ ప్రచారాన్ని ముగించారు. మూడవ దశ పంచాయతీ పోలింగ్ బుధవారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒకటి గంట వరకు జరగనుంది. ఓటింగ్ పూర్తయ్యాక ఎన్నికల అధికారులు ఓట్ల లెక్కింపు మొదలుపెడతారు.గెలుపొందిన వారి పేర్లు ప్రకటిస్తారు. ఇది పూర్తి కాగానే ఉప సర్పంచ్ ఎన్నిక జరుగుతుంది. పోలింగ్ ముందస్తు ఏర్పాట్లు సిద్ధం పోలింగ్ కేంద్రాల వద్దకు ఎన్నికల సామాగ్రి చేరవేత పూర్తి చేస్తున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిపోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు.

# ఉత్తర్వులను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు...



**-సిపి గౌస్ అలం...**

**జమ్మికుంట, డిసెంబర్ 15( మన వార్త ప్రతినిధి):**ఈనెల 17 న జరగబోయే మూడో విడత పంచాయితీ ఎన్నికల ఉత్తర్వులను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా సిపి గౌస్ అలం హెచ్చరించారు. నిగ్రామ పంచాయతీ ఎన్నికల సమయంలో 5 గురు అంతకంటే ఎక్కువ మంది గుమికూడటంపై నిషేధం ఆంక్షలు వున్నాయని,నికరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని 5 మండలాల్లో నిషేధాజ్ఞలు అమలులో వున్నట్లు పేర్కొన్నారు. నికరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డిసెంబర్ 17న బుధవారం నాడు జరగనున్న మూడవదశ గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, శాంతిభద్రతల పరిరక్షణ మరియు ఎన్నికల ప్రశాంత నిర్వహణ కోసం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం, ఐ.పి.ఎస్., భారతీయ నాగరిక్ సురక్ష సంహిత లోని సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలను విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నికరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని వీణవంక , ఇల్లందకుంట, జమ్మికుంట, హుజురాబాద్ మరియు వి. సైదాపూర్ ఐదు మండలాల పరిధిలో ఈ ఉత్తర్వులు అమలులో ఉంటాయి. ఈ మండలాల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడటం లేదా సమావేశం కావడం పూర్తిగా నిషేధించబడింది. ఈ ఉత్తర్వులు 15వ తేది సోమవారం సాయంత్రం 5 గంటల నుండి తే 17 వ తేదీ బుధవారం రాత్రి 11:59 గంటల వరకు అమలులో ఉంటాయని పేర్కొన్నారు. ఈ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# ఓటింగ్ కోసం

## 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా చూపవచ్చు

**జమ్మికుంట ఎంపీడీఓ పద్మావతి...**

**డిసెంబర్ 15 (మనవార్త)**కరీంనగర్ డిసెంబర్ 17 తేదీలలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్ళేటపుడు ఓటరు గుర్తింపు కార్డు లేని పక్షంలో ఇతర 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక దానిని తమ వెంట తీసుకెళ్లాలని జమ్మికుంట ఎంపీడీఓ పద్మావతి సూచించారు. ఓటింగ్ సమయంలో తీసుకు వెళ్లాల్సిన గుర్తింపు కార్డులు ఆధార్ కార్డు,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డు,ఫోటోతో కూడిన పోస్ట్ ఆఫీస్/బ్యాంక్ పాస్ బుక్,కార్మిక మంత్రిత్వ శాఖ ఇచ్చిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్,పాన్ కార్డ్, ఫోటోతో కూడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ కుల ధృవీకరణ పత్రాలు, ఇండియన్ పాస్పోర్ట్,ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలచే జారీ చేయబడిన ఉద్యోగ గుర్తింపు కార్డు,ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ఇచ్చిన అధికారిక గుర్తింపు కార్డు, దివ్యాంగుల గుర్తింపు కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకం,రేషన్ కార్డు,ఫోటోతో కూడిన ఆయుధ లైసెన్స్ పత్రం, ఫ్రీడం ఫైటర్ ఐ.డీ కార్డ్, ఆర్జీఐ ద్వారా జారీ చేయబడిన ఎన్.పీ.ఆర్. స్మార్ట్ కార్డు,ఏంపీ లకు జారీ చేయబడిన గుర్తింపు కార్డు లు పై వాటిలో ఏదైనా ఒక దానిని చూపించి ఓటు వేయవచ్చుని ఎంపీడీఓ అన్నారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాలని ఎంపీడీఓ పేర్కొన్నారు .

# యూపీఐ యాప్స్ వాడేవారికి హెచ్చరిక...




**-ఇలాంటివి జరిగితే డబ్బులు పంపించకండి...**

**హైదరాబాద్** ప్రస్తుతం డిజిటల్ యుగంలో బ్యాంకింగ్ సేవలన్నీ మొబైల్ ద్వారానే అందుబాటులోకి వచ్చాయి. అకౌంట్ ఓపెనింగ్ నుంచి నగదు లావాదేవీలు, రుణాలు, కార్డుల సేవల వరకు అన్నీ ఆన్‌లైన్‌లోనే జరుగుతున్నాయి. యూపీఐ సదుపాయం వచ్చాక నగదు పంపడం, స్వీకరించడం మరింత సులభమైంది. ఒక నిమిషంలోనే లావాదేవీలు పూర్తవుతుండటంతో యూపీఐ యాప్స్ వినియోగం విపరీతంగా పెరిగింది. అయితే ఇదే అవకాశంగా తీసుకున్న సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త మోసాలతో ప్రజలను బుట్టలో వేసుకుంటున్నారు. నిఇటీవల యూపీఐ యాప్స్‌లో నకిలీ అకౌంట్లు సృష్టించి, బ్యాంక్ పేరుతో లింకులు పంపిస్తూ, కేవైసీ అప్‌డేట్ పేరుతో డబ్బులు కొల్లగొడుతున్నారు. తెలియని వ్యక్తుల నుంచి వచ్చే కాల్స్, మెసేజ్‌లను నమ్మి చాలా మంది తమ కష్టార్జితాన్ని పోగొట్టుకుంటున్నారు. ముఖ్యంగా అనుమానాస్పద నంబర్లకు లేదా తెలియని యూపీఐ ఐడీలకు డబ్బులు పంపేటప్పుడు అత్యంత జాగ్రత్త అవసరం. యాప్‌లో హెచ్చరిక సందేశాలు కనిపించినా పట్టించుకోకుండా పంపితే మోసపోయే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నిడిజిటల్ లావాదేవీలు చేసేటప్పుడు యాప్ నోటిఫికేషన్లను జాగ్రత్తగా పరిశీలించాలి. బ్యాంక్ పేరుతో వచ్చే నకిలీ లింకులను క్లిక్ చేయకుండా ఉండాలి. అనుమానాస్పద యాప్స్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం వల్ల వ్యక్తిగత సమాచారం దొంగల చేతికి వెళ్లే ప్రమాదం ఉంటుంది. ఏదైనా సంస్థకు డబ్బులు పంపే ముందు ఆ సంస్థ నిజమైనదేనా కాదా అని అధికారిక వెబ్‌సైట్ల ద్వారా నిర్ధారించుకోవాలి. మోసం జరిగిందని అనుమానం వచ్చిన వెంటనే బ్యాంక్ అధికారులను సంప్రదించి ఫిర్యాదు చేయాలి. నిఅలాగే సైబర్ నేరాల నివారణ కోసం అందుబాటులో ఉన్న హెల్ప్‌లైన్ 1930కు వెంటనే కాల్ చేయడం ద్వారా నష్టం తగ్గించే అవకాశం ఉంటుంది. మొత్తంగా చూస్తే, యూపీఐ యాప్స్ వాడకం సౌకర్యవంతమైనదే అయినా, చిన్న నిర్లక్ష్యం పెద్ద నష్టానికి దారి తీస్తుందని గుర్తుంచుకుని ప్రతి లావాదేవీని జాగ్రత్తగా నిర్వహించాల్సిన అవసరం ఉంది.

# భారీగా పెరిగిన బంగారం ధరలు..




**-కొనుగోలుదారుల్లో ఆందోళన...**

**హైదరాబాద్** దేశీయ మార్కెట్‌లో బంగారం ధరలు మరోసారి భారీగా పెరిగి సరికొత్త రికార్డును నమోదు చేశాయి. హైదరాబాద్ మార్కెట్‌లో ఇరవై నాలుగు క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర పది గ్రాములకు రూ. 137430కు చేరింది. అదే సమయంలో ఇరవై రెండు క్యారెట్ల ఆభరణాల బంగారం ధర పది గ్రాములకు రూ. 125850గా కొనసాగుతోంది. ఇటీవల వరుసగా పెరుగుతున్న బంగారం ధరలు కొనుగోలుదారులను ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. ముఖ్యంగా పెళ్లిళ్లు, శుభకార్యాల సీజన్ దగ్గరపడుతుండటంతో సామాన్య ప్రజల్లో ఆందోళన పెరుగుతోంది. నిబంగారంతో పాటు వెండి ధరలు కూడా జోరుగా పెరిగాయి. దేశీయ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ. 196948 స్థాయికి చేరింది. ఈ ధరల పెరుగుదలకు అంతర్జాతీయ మార్కెట్‌లో చోటు చేసుకుంటున్న పరిణామాలే ప్రధాన కారణమని నిపుణులు చెబుతున్నారు. అంతర్జాతీయంగా ఔన్సు బంగారం ధర 4340 డాలర్లకు చేరగా, వెండి ధర 63 డాలర్లకు పైగా ట్రేడవుతోంది. అమెరికా డాలర్ బలహీనత, వడ్డీ రేట్లపై అక్కడి కేంద్ర బ్యాంకు తీసుకుంటున్న నిర్ణయాలు విలువైన లోహాల ధరలపై ప్రభావం చూపుతున్నాయని బులియన్ మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. నిఇదిలా ఉండగా ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు బంగారం నిల్వలను పెంచుకోవడం, బంగారం వెండి ఆధారిత పెట్టుబడులు అధికమవడం కూడా ధరల పెరుగుదలకు తోడ్పడుతున్నాయి. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితి పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో పెట్టుబడిదారులు బంగారం, వెండి వైపు మొగ్గు చూపుతున్నారని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ పరిస్థితులు కొనసాగితే రానున్న రోజుల్లో బంగారం, వెండి ధరలు మరింత పెరిగే అవకాశముందని వారు పేర్కొంటున్నారు.

## దీపికా పని వేళల వ్యాఖ్యలపై రణ్‌వీర్ ఆసక్తికర స్పందన



**ముంబై** బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ నటించిన తాజా చిత్రం దురంధర్ బాక్సాఫీస్ వద్ద దూకుడు కొనసాగిస్తోంది. దర్శకుడు ఆదిత్య ధర్ తెరకెక్కించిన ఈ సినిమా విడుదలైన కొద్ది రోజులలోనే భారీ వసూళ్లతో ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరిచింది. సినిమాకు వస్తున్న సానుకూల స్పందనతో థియేటర్లలో ప్రేక్షకుల సందడి మరింత పెరిగింది. రాబోయే రోజుల్లో ఈ చిత్ర వసూళ్లు ఇంకా పెరిగే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు.నిఈ విజయోత్సాహంలో రణ్‌వీర్ సింగ్ తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా భార్య దీపికా పదుకునే గతంలో చేసిన పని వేళల వ్యాఖ్యలపై అడిగిన ప్రశ్నకు ఆయన ఇచ్చిన సమాధానం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. పని గంటల విషయంలో దీపికా చేసిన వ్యాఖ్యలు అప్పట్లో తీవ్ర చర్చకు దారి తీసి సోషల్ మీడియాలో ట్రోలింగ్‌కు కూడా కారణమయ్యాయి. ఆ వ్యాఖ్యల కారణంగా ఆమె కొన్ని భారీ ప్రాజెక్టులు కోల్పోయిందన్న ప్రచారం కూడా జరిగింది.నిఈ అంశంపై స్పందించిన రణ్‌వీర్ సింగ్ పని గంటల విషయంలో తనపై కూడా సహనటీనటులు చాలాసార్లు ఫిర్యాదు చేస్తుంటారని తెలిపారు. తాను కొన్నిసార్లు ఎక్కువ సేపు షూటింగ్ చేస్తే సహనటీనటులు కూడా అలాగే కొనసాగాల్సి వస్తుందని చెప్పారు. దాంతో వారి ఇతర చిత్రాల షెడ్యూల్‌లకు ఇబ్బందులు కలుగుతాయని వివరించారు. అయితే కొన్ని సందర్భాల్లో నిర్ణీత సమయంలో షూటింగ్ పూర్తికాకపోతే ఎక్కువ సేపు పనిచేయడంలో తప్పేముందని తన అభిప్రాయాన్ని వెల్లడించారు.నిరణ్‌వీర్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతున్నాయి. భర్త చేసిన మాటలపై దీపికా పదుకునే ఎలా స్పందిస్తుందన్న ఆసక్తి అభిమానుల్లో పెరుగుతోంది. మరోవైపు దురంధర్ ఘన విజయం రణ్‌వీర్ సింగ్ కెరీర్‌కు మరోసారి బలమైన ఊపు ఇచ్చిందని బాలీవుడ్ వర్గాలు భావిస్తున్నాయి.

## బాలీవుడ్‌పై కన్నేసిన కాంతార చాప్టర్ వన్ బ్యూటీ



**ముంబై** కాంతార చాప్టర్ వన్ సినిమాతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న నటి రుక్మిణి వసంత్ ఇప్పుడు తన కెరీర్‌ను మరో స్థాయికి తీసుకెళ్లేందుకు సిద్ధమవుతోంది. ఈ చిత్రంలో యువరాణి కనకవతి పాత్రలో ఆమె చేసిన నటన ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. తన కెరీర్‌లో తొలి దేశవ్యాప్త విజయాన్ని అందించిన ఆనందాన్ని ఇప్పటికీ ఆస్వాదిస్తున్నానని రుక్మిణి వెల్లడించింది.నిఇప్పటికే తెలుగు, కన్నడ చిత్రసీమల్లో గుర్తింపు తెచ్చుకున్న ఈ బ్యూటీ ఇప్పుడు ఉత్తరాది చిత్రసీమపై దృష్టి పెట్టింది. అదే సమయంలో తమిళ చిత్రాల నుంచి కూడా ఆకర్షణీయమైన అవకాశాలు వస్తున్నాయని సమాచారం. హిందీ భాషపై తనకున్న ప్రత్యేక అనుబంధమే అక్కడ నటించాలనే ఆసక్తికి కారణమని ఆమె చెప్పింది. చిన్నప్పటి నుంచి హిందీ భాష తన జీవితంలో భాగమైందని, కుటుంబానికి ఉన్న సైనిక నేపథ్యం వల్ల దేశంలోని వివిధ ప్రాంతాల్లో అదే భాష అనుసంధానంగా ఉండేదని రుక్మిణి పేర్కొంది.నిఇప్పటివరకు హిందీ చిత్రాల్లో నటించే అవకాశం రాలేదని, కానీ ఆ భాషలో తన ప్రతిభను నిరూపించుకోవాలనే తపన బలంగా ఉందని ఆమె చెప్పింది. త్వరలోనే ఆ ప్రయాణం ప్రారంభమవుతుందనే నమ్మకం ఉందని ఆశాభావం వ్యక్తం చేసింది. రిషబ్ శెట్టి దర్శకత్వంలో తెరకెక్కిన కాంతార చాప్టర్ వన్ సంచలన విజయం సాధించడంతో పాటు రుక్మిణి నటనపై ప్రశంసల వర్షం కురిపించింది.నిఉత్తరాఖండ్, రాజస్థాన్, జార్ఖండ్ వంటి రాష్ట్రాల నుంచీ వస్తున్న స్పందనలు తనను మరింత ఉత్సాహపరుస్తున్నాయని రుక్మిణి తెలిపింది. త్వరలో కాంతార చిత్ర బృందంతో కలిసి విజయోత్సవాన్ని జరుపుకోనున్నట్లు చెప్పిన ఆమె, రాబోయే రోజుల్లో దక్షిణాది చిత్రాలతో పాటు ఉత్తరాది చిత్రసీమలోనూ తన హవా కొనసాగుతుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేసింది.

## కీలక ప్లేయర్‌పై వేటు మూడో టెస్టుకు ఇంగ్లాండ్ తుది జట్టు ప్రకటన



**హైదరాబాద్** యాషెస్ సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ జట్ల మధ్య మూడో టెస్టు డిసెంబర్ 17 నుంచి అడిలైడ్ ఓవల్ వేదికగా ప్రారంభం కానుంది. ఈ కీలక మ్యాచ్‌కు ముందు ఇంగ్లాండ్ జట్టు తుది జట్టును ప్రకటించింది. వరుసగా రెండు టెస్టుల్లో ఘోర ఓటములు ఎదుర్కొన్న నేపథ్యంలో జట్టు మేనేజ్‌మెంట్ కీలక నిర్ణయం తీసుకుంది. పేలవ ప్రదర్శనతో నిరాశపరిచిన పేసర్ గస్ అట్కిన్సన్‌పై వేటు వేసి, అతని స్థానంలో జోష్ టంగ్‌ను జట్టులోకి తీసుకుంది.నిప్రస్తుతం సిరీస్‌లో ఆస్ట్రేలియా రెండు సున్నాతో ఆధిక్యంలో కొనసాగుతోంది. సొంతగడ్డపై ఆసీస్ పేసర్లు ప్రత్యర్థి బ్యాటర్లపై ఆధిపత్యం చెలాయిస్తుండగా, ఇంగ్లాండ్ బౌలర్లు మాత్రం ప్రభావం చూపలేకపోతున్నారు. ముఖ్యంగా గస్ అట్కిన్సన్ రెండు టెస్టుల్లో భారీగా పరుగులు ఇచ్చి, కేవలం మూడు వికెట్లు మాత్రమే తీయడంతో విమర్శలు ఎదుర్కొన్నాడు. ఈ పరిస్థితుల్లో జట్టు సమతౌల్యం కోసం అతన్ని తప్పించాలని మేనేజ్‌మెంట్ నిర్ణయించింది.నిఅట్కిన్సన్ స్థానంలో జట్టు తుది జట్టులోకి వచ్చిన జోష్ టంగ్‌కు ఇది కీలక అవకాశం కానుంది. మరోవైపు మాథ్యూ పాట్స్‌కు మాత్రం మరోసారి నిరాశే ఎదురైంది. రెండో టెస్టులో ఆడిన జట్టునే ఎక్కువగా కొనసాగించిన ఇంగ్లాండ్, స్పిన్ విభాగంలో కూడా మార్పులు చేయలేదు. స్పిన్నర్ షోయబ్ బషీర్‌కు మరోసారి అవకాశం ఇవ్వకుండా, బ్యాటింగ్ ఆల్‌రౌండర్ విల్ జాక్స్‌కే మొగ్గు చూపింది.నిమూడో టెస్టులో అయినా గెలిచి సిరీస్‌లో నిలబడాలనే లక్ష్యంతో బెన్ స్టోక్స్ నాయకత్వంలోని ఇంగ్లాండ్ బృందం బరిలోకి దిగుతోంది. మరోవైపు ఆస్ట్రేలియా తమ విజేత జోరును కొనసాగించాలనే ధీమాతో సిద్ధమవుతోంది. అడిలైడ్ వేదికగా జరిగే ఈ మ్యాచ్ యాషెస్ సిరీస్‌కు కీలక మలుపు కావచ్చని క్రికెట్ వర్గాలు భావిస్తున్నాయి.

## ఐపీఎల్ మినీ వేలానికి రంగం సిద్ధం




**హైదరాబాద్** క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఐపీఎల్ 2026 మినీ వేలం ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. అబుదాబిలోని ప్రతిష్టాత్మక ఎతిహాద్ స్టేడియం వేదికగా ఈ మినీ వేలం జరగనుండగా, మరికొద్ది గంటల్లోనే జట్ల భవితవ్యాన్ని మార్చే కీలక ప్రక్రియ మొదలుకానుంది. ఈ వేలంలో మొత్తం 77 ఖాళీ స్థానాల కోసం 359 మంది ఆటగాళ్లు బరిలోకి దిగుతున్నారు. వీరిలో 110 మంది అంతర్జాతీయ క్రికెటర్లు ఉండగా, వారిలో 31 మందికి అవకాశం దక్కనుంది. పది ఫ్రాంచైజీలు కలిపి మొత్తం రూ. 237.55 కోట్ల మేర ఖర్చు చేయనున్నట్లు సమాచారం.నిభారత కాలమానం ప్రకారం మంగళవారం డిసెంబర్ 16 మధ్యాహ్నం 2.30 గంటలకు మినీ వేలం ప్రారంభమవుతుంది. ఈ వేలాన్ని జియో హాట్‌స్టార్ వేదికతో పాటు స్టార్ స్పోర్ట్స్ ఛానళ్లలో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు. క్రికెట్ అభిమానులు సబ్‌స్క్రిప్షన్ ద్వారా వేలాన్ని ప్రత్యక్షంగా వీక్షించవచ్చు. కొన్ని ప్రత్యేక మొబైల్ రీఛార్జ్ ప్లాన్లతో జియో హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్‌ను ఉచితంగా పొందే అవకాశం కూడా ఉందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ మినీ వేలంలో ఏ జట్టు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందన్నదే ఇప్పుడు అభిమానుల్లో ఉత్కంఠను పెంచుతోంది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com